



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 29, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## పుడమి తల్లికి పూలమాల

నేడు సద్దుల 'బతుకమ్మ'

2లో

తీరొక్కపూల పండుగే బతుకమ్మ
పూలతో కొలిచే పండుగే బతుకమ్మ
గౌరీదేవిని కొలిచే పండుగే బతుకమ్మ
తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ
ఎంగిలిపూలతో మొదలు,సద్దులతో ముగింపు
తొమ్మిది రోజులపాటు మహిళల
సందడిపండుగే బతుకమ్మ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: బతుకమ్మ తెలంగాణకు చెందిన ఒక ప్రసిద్ధ పూలపండుగ. ఇది మహిళలకు అంకితం చేయబడింది. ఈ పండుగను పురష్కరించుకుని మహిళలు వివిధ రకాల పుష్పులను ఉపయోగించి బతుకమ్మను ఎవ్వరికి ఇష్టమైన రీతిలో వారు అలంకరించి, గౌరీదేవికి ప్రార్ధనలు చేస్తూ ఆటపాటలతో జరుపుకుంటా రు. ఈ పండుగ ప్రకృతిని ఆరాధించడం, పంటలు సమృద్ధిని కోరుకోవడం స్త్రీశక్తిని గౌరవించడం వంటి ప్రాముఖ్యతను కలిగి ఉండటం, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకం. తెలంగాణ రాష్ట్రంలో ఆశ్వీజ మాఘ శుద్దపాడ్యమి నుండి మొదలై తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట ఎర్పడిన తరువాత బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట ప్రజల పండుగా ప్రకటించి అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకుంటున్నాం.



2లో

# నాయకుల తికమక.. రిజర్వేషన్ల పరేషాన్

**రిజర్వేషన్లతో తారు మారవుతున్న పోటీ చేసే అభ్యర్థులు.. క్యాండేట్ల కోసం వెతుకుతున్న పలు పార్టీలు.. గోడ మీద పిల్లిలా వేచి చూస్తున్నా రిజర్వేషన్ నాయకులు..**

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో రాజకీయం రసవత్తరంగా సాగుతుంది. గతంలో ఎప్పుడు కనివిని ఎరుగని విధంగా ఈసారి జడ్పిటిసి ఎంపిటిసి రిజర్వేషన్లు మండలంలో ఎస్టీలకు రిజర్వేషన్ కాగా నాయకులు వివిధ పార్టీలు తలలు పట్టుకొని పోటీ చేసే గెలుపు గుర్రాల కోసం ఎదురుచూస్తున్నారు. మండలంలో అన్ని పార్టీలలో ఎస్టీ నాయకులు ఉన్నప్పటికీ ఏ నాయకుడిని ఎన్నుకుంటే తమ పార్టీ గెలుపు బాటబడుతుందోనని ఇప్పటినుండే లెక్కలు వేస్తున్నారు.

# అపచారం.. అపచారం..

## మహిళా పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలోకరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత, మరో పోలీస్ అధికారిణి ఇతరులు బూట్లు ధరించి బతుకమ్మ ఆటను ఆడడం జరిగిందని వెంటనే వారి మీద చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆరోపిస్తూ ఒక ప్రకటన ఆదివారం విడుదల చేశారు...అందులోతెలంగాణ ఆడపడుచుల అస్తిత్వానికి,ఆత్మగౌరవానికి ఐక్యతకు ప్రతీకగా బతుకమ్మ నిలుస్తుందని, అటువంటి ఈ బతుకమ్మ పండుగ వేడుకల్లో



2లో

# పుడమి తల్లికి పూలమాల

నేడు సద్దుల 'బతుకమ్మ'

తీరొక్కపూల పండుగే బతుకమ్మ

పూలతో కొలిచే పండుగే బతుకమ్మ

గౌరీదేవిని కొలిచే పండుగే బతుకమ్మ

తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ

ఎంగిలిపూలతో మొదలు,సద్దులతో ముగింపు

తొమ్మిది రోజులపాటు మహిళల సందడిపండుగే బతుకమ్మ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

బతుకమ్మ తెలంగాణకు చెందిన ఒక ప్రసిద్ధ పూలపండుగ.ఇది మహిళలకు అంకితం చేయబడింది. ఈ పండుగను పురస్కరించుకుని మహిళలు వివిధ రకాల పువ్వులను ఉపయోగించి బతుకమ్మను ఎవ్వరికి ఇష్టమైన రీతిలో వారు అలంకరించి, గౌరీదేవికి ప్రార్థనలు చేస్తూ ఆటపాటలతో జరుపుకుంటారు.ఈ పండుగ ప్రకృతిని ఆరాధించడం,పంటలు సమృద్ధిని కోరుకోవడం స్త్రీశక్తిని గౌరవించడం వంటి ప్రాముఖ్యతను కలిగి ఉండటం,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకం.తెలంగాణ రాష్ట్రంలో ఆశ్వీజ మాఘశుద్ధపాడ్యమి నుండి మొదలై తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రప్రజల పండుగా ప్రకటించి అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకుం టున్నాం. బతుకమ్మ పండుగ విశిష్టత : సెప్టెంబర్,అక్టోబర్ నెలలు తెలంగాణ ప్రజలకు పండుగ నెలలు,ఈ నెలల్లో రెండు పెద్దపండుగలు జరుపుకుంటు న్నారు, అందులో ఒకటి బతుకమ్మ,మరొకటి విజయదశమి.ఈ పండుగలను పురస్కరించుకుని తెలంగాణ ప్రజల కుటుంబాల్లో కోలహాలాలు, కలయికలతో ముద్దుమురిపాలతో నిండిపోతాయి. ఇక బతుకమ్మ పండుగ ప్రత్యేకతలోకి వస్తే రంగురంగుల పూలతో త్రికోణాకృతిలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టు చప్పట్లతో వలయాకారంలో తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతారు.బొడ్డెమ్మలతో మొదలై ఎంగిలిపూల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ ఇలా దేనికదే ప్రత్యేకం. తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మలను చెరువుల్లో,నీటి ప్రవాహాల్లో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అనిసాగే పాటలతో చీతము కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, అప్యాయత, భక్తిభావం కలిగలిపినట్లు పాటలో కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగను నాటి ప్రభుత్వం ఎంతో ప్రాచుర్యంలోకి తెచ్చింది.ఈ పండుగ వర్షాకాలం చివరలో శీతాకాలం తొలిరోజుల్లో వస్తుంది, అప్పటికే చెరువులన్నీ నీటితో నిండి జలకళ ఉంటిపడ్డుంది. రకరకాల పూలు రంగురంగుల పూలు అరుబైట పూసిన గునుగుపూలు, తంగేడు, బంతి, చామంతి, నందివర్ధనం పువ్వులు పూయడానికి ఇదే మంచి సమయం,ప్రకృతి ప్రసాదించిన ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ,బతుకమ్మ పండుగను జరుపుకుంటారు.

**తొమ్మిది రోజులపాటు పండుగ సంబురాలు :**

తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు ఒక్కొక్క తీరుగా బతుకమ్మకు నైవేద్యాలు సమర్పిస్తారు.మొదటిరోజు నుండి ఎనమదిరోజులు ఈ నైవేద్యం తయారీలో యువతలు తయారుచేస్తారు. చివరిరోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు.

**1వ రోజు ఎంగిలిపూల బతుకమ్మ :** మహ ఆమావాస్యరోజు మొదటిరోజు బతుకమ్మ వేడుక మొదలౌతుంది. తెలంగాణలో దీన్ని పెత్రరమావాస్యగా పిలుస్తారు. బియ్యం పండి, నూకలు కలిపి నైవేద్యం తయారుచేస్తారు.

**2వ రోజు అటుకుల బతుకమ్మ :** ఆశ్వీజశుద్ధ పాఢ్యమిన అటుకుల బతుకమ్మ ఆడుతారు.సప్పిడి పప్పు,బెల్లం,అటుకులతో నైవేదం తయారుచేసి అమ్మవారికి సమర్పిస్తారు.

**3వ రోజు ముద్దపప్పు బతుకమ్మ :** ముద్దపప్పు,పాలు,బెల్లం కలిపి నైవేద్యం కలిపి తయారుచేసి సమర్పిస్తారు.

**4వ రోజు నానే బియ్యం బతుకమ్మ :** నానేసిన బియ్యం,పాలు,బెల్లం కలిపి నైవేద్యం సమర్పిస్తారు.

**5వ రోజు అట్ల బతుకమ్మ :** అట్లు లేదా దోశను నైవేద్యంగా సమర్పిస్తారు.

**6వ రోజు అలిగిన బతుకమ్మ :** ఈ రోజు అశ్వీజ పంచమి కావడంచే నైవేద్యం సమర్పించరు.

**7వ రోజు వేపకాయల బతుకమ్మ :** బియ్యం పిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు.

**8వ రోజు వెన్నముద్దల బతుకమ్మ :** నువ్వులు,వెన్న,బెల్లం కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు.

**9వ రోజు సద్దుల బతుకమ్మ :** అశ్వీజఅష్టమి నాడు ఐదు రకాల నైవేద్యాలు సమర్పిస్తారు.

**ప్రకృతి ప్రసాదించిన పూలు..బతుకమ్మలో పూల ప్రాముఖ్యత :**

ప్రపంచంలో ఎక్కడలేని విధంగా బతుకమ్మ పండుగలో బతుకమ్మను రకరకాల పూలతో చేసుకునే పండుగ.పూలు ప్రకృతితో మమేకమై ఆరాధించే పండుగ బతుకమ్మ.చిన్నా పెద్ద,పేద,ధనిక అనే తేడా లేకుండా పూల తన్మయ త్వంతో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా గౌరమ్మను అరాధించే తెలంగాణ మహిళల అతి ముఖ్యమైన పండుగ.ఈ పండుగ తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూలతో అలంకరించి బతుకమ్మను పేర్చుతారు. బతుకమ్మలో ఉపయోగించే పూలకు ప్రత్యేకతలున్నాయి.వాటిలో కొన్నింటిని గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**తంగేడు పూలు :** బతుకమ్మను పేర్చడం అంటే ముందుగా గుర్తుకొచ్చే పువ్వులు తంగేడు పువ్వులు.ఇది ఓ ఔషద మొక్క,బంజరు భూముల్లో ,చిట్టడవిల్లో విరివిగా కన్పిస్తుంది.తంగేడు పువ్వులు బంగారు రంగులో ఉండి పసుపుపచ్చని గుత్తులుగుత్తులుగా ఉన్న ఈ తంగేడు పూలు చూపరులను ఆకట్టుకుంటాయి.

**తామర పువ్వులు :** బతుకమ్మ పండుగ వచ్చిందంటే గ్రామాల చెరువుల్లో ఆకర్షణీయంగా కన్పించే నీటిలో కన్పించే తామరపువ్వులను తెచ్చి బతుకమ్మను పేర్చడానికి ఉపయోగిస్తారు.తామరపువ్వు అందానికి,స్వచ్ఛతకు ప్రతీక,దీన్ని సుగంధద్రవ్యాల తయారికి దివ్యమైన ఔషదంగా ఉపయోగిస్తారు.

**గునుగు పూలు :** గునుగుపూలు తెల్లగా ఉండటం మూలంగా బతుకమ్మను పేర్చడంలో ఆకర్షనీయంగా ఉంటాయి.ఇవి తెలుపు రంగులో ఉండటం వలన వీటిని ఎరంగు పూలు కావాలో ఆరంగులో ముంచడంతో అనుకున్న రంగు పూలుగా తయారు చేసుకోవడానికి వీలు కలుగుతుంది.రంగురంగులతో అలంకరించడానికి ఈపూలు ఎంతగానో తొడ్పడుతాయి.

**గుమ్మడిపూలు :** గుమ్మడిపూలు పసుపుపచ్చని రంగు కలిగి వెడెల్పు కలిగి ఉండటంతో దీనికి బతుకమ్మ పేర్చడంలో విరివిగా ఉపయోగిస్తారు.

**బంతిపూలు :** బంతిపూలను బతుకమ్మ పేర్చుతున్నప్పుడు మ్యమధ్యలో నింపడానికి ఉపయోగిస్తూ, బతుకమ్మను గుండ్రంగా అందంఆ తయారు చేయడానికి ఉపయోగిస్తారు. బంతిపూలను సకల కార్యక్రమాల్లో ఉపయోగిస్తారు.

**బొడ్డుమల్లే పూలు :** బొడ్డుమల్లే పూలు తెల్లగా పొడవుగా ఉండటంతో బతుకమ్మను పేర్చడానికి అనువుగా ఉపయోగించి,బొడ్డుమల్లేతోపాటు నంది వర్ధనం ఇలా పలురకరకాల పూలతో అందంగా పేర్చిను బతుకమ్మను పేర్చి, నేర్చిన బతుకమ్మ మధ్యలో పసుపుతో తయారు చేసిన గౌరమ్మను ఉంచి మహిళలు ఆటపాటలతో ఆడి నీటిలో నిమజ్జనం చేస్తారు.బతుకమ్మ పండుగలో ప్రజాధరణ పొందిన బతుకమ్మ,బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో, మావారు వచ్చారు ఉయ్యాలో..మీవారు వచ్చారా ఉయ్యాలో, ఒక్కొక్కపువ్వేసి చందమామ రెండు జాములాయే చందమామ, రెండేసి పువ్వులేసి చందమామ రెండు జాములాయే చందమామ, బొడ్డెమ్మ బొడ్డెమ్మ.. బిడ్డలెందరే ఇలా అనేక బతుకమ్మ పాటలను పాడుకుంటూ తిరిగి ఇండ్లకు బయల్దేరుతారు.ఇలా బతుకమ్మ సందడితో యావత్తు తెలంగాణ పల్లెలు, పట్టణాల్లో నూతనోత్స వం వెల్లివిరుస్తుంది. తెలంగాణ బతుకమ్మ సంబురాలను ప్రస్తుతం దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారు సైతం అంగరంగ వైభోవంగా జరుపుకుంటుండం తెలంగాణ సంస్కృతికి గర్వకారణం.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో విశ్వామిత్రకు చోటు...

**ఇప్పటివరకు 1211 మొక్కలు నాటిన చిన్నారి...**

చుంచుపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

నేడు మనం నాటే మొక్కే రేపటి తరాలకు ప్రాణవాయువును ఇస్తుందని అందరం చదువు కున్నాం... కానీ... దానిని ఆచరణలో మాత్రం పెట్టాం... ఐన ప్రతి రోజు మొక్కలు నాటడం అంటే ఏంటో ఒర్పు ఉండాలి... అది కూడా ఆడుకునే వయస్సులు అంటే ఇంకా కష్టం.. బడికి వెళ్ళామా.. మళ్లి ఇంటికి వచ్చి ఆడుకున్నామా... అమ్మ పెట్టింది తిన్నామా... డాడీ తో బయటికి వెళ్ళామా అన్నట్లు పిల్లలు ఉంటె.. కానీ ఈ బుడతడు మాత్రం... రోజు స్కూల్ అయిపోయిన తర్వాత కచ్చితంగా మొక్కను నాటుతూ అందరి శబాష్ అనిపించుకోవడమే కాదు... ఇప్పుడు ఏకంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్నారు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన విశ్వామిత్ర చౌహాన్ వాక్ ఫర్ ట్రీస్ అనే కాన్సెప్ట్ తీసుకొని ప్రతిరోజు మొక్కలు నాటుతూ వాతావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రచారం నిర్వహిస్తూ ప్రముఖులతో మొక్కలు నాటుతూ నిత్య ప్రేరణగా నిలుస్తున్నాడు 2 జూన్ 22 నుండి ప్రతిరోజు మొక్కలు నాటుతూ 1211 మొక్కలు నాటి ప్రపంచంలోనే అతి చిన్న వయసులో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారిగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సంపాదించుకున్నడని నిర్వాహకుల నుండి నిర్ధారణ పత్రం అందుకున్నట్లు తండ్రి జయరామ్ తెలిపారు. త్వరలో హైదరాబాద్ వేదికగా ప్రముఖుల చేతుల మీదుగా నిర్వాహకులు రికార్డును అందించనున్నారని విశ్వామిత్ర తండ్రి తెలిపారు. ఇప్పటికే విశ్వామిత్ర చౌహాన్ పలు ప్రపంచ రికార్డుల్లో చోటు సంపాదించుకున్న విషయం విధితమే . జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మూడుసార్లు జిల్లా అటవీ శాఖ అధికారి చేతుల మీదుగా రెండుసార్లు ప్రశంసా పత్రాలు అందుకున్నాడు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్న విశ్వామిత్ర చౌహాన్ కు ప్రముఖులు అభినందనలు తెలిపారు జిల్లా వాసికి వరల్డ్ రికార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నాయకుల తికమక..

# రిజర్వేషన్ల పరేషాన్

**రిజర్వేషన్లతో తారు మారవుతున్న పోటీ చేసే అభ్యర్థులు..**

**క్యాండేట్ల కోసం వెతుకుతున్న పలు పార్టీలు..**

**గోడ మీద పిల్లిలా వేచి చూస్తున్నా రిజర్వేషన్ నాయకులు..**

**బీర్ పూర్ ప్రభాత వార్త :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో రాజకీయం రసవత్తరంగా సాగుతుంది. గతంలో ఎప్పుడు కనివిని ఎరుగని విధంగా ఈసారి జడ్పీటిసి ఎంపిటిసి రిజర్వేషన్లు మండలంలో ఎస్టీలకు రిజర్వేషన్ కాగా నాయకులు వివిధ పార్టీలు తలలు పట్టుకొని పోటీ చేసే గెలుపు గుర్రాల కోసం ఎదురుచూస్తున్నారు. మండలంలో అన్ని పార్టీలలో ఎస్టీ నాయకులు ఉన్నప్పటికీ ఏ నాయకుడిని ఎన్నుకుంటే తమ పార్టీ గెలుపు బాటబడుతుందోనని ఇప్పటినుండే లెక్కలు వేస్తున్నారు. కొన్ని పార్టీలలో ఎస్టీ నాయకుల నుండి పోటీ చేయడానికి అభ్యర్థులు కరువైన వారు ఇతర పార్టీల నుండి వలస వచ్చే నాయకుల కోసం ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనా మండల రాజకీయం రసవత్తరంగా కనివిని ఎరుగని విధంగా చర్చలు సాగుతున్నాయి. ఏది ఏమైనా మండలంలో మూడు పార్టీలు బలంగా ఉండటంతో ఎవరికివారు జడ్పీటిసి ఎంపిటిసి ఎంపీపీ పదవులను కైవసం చేసుకోవడం కోసం ఇప్పటినుండే గెలుపు గుర్రాల కోసం తీవ్రంగా జల్లెడ పడుతున్నారు. ఏది ఏమైనా మండలంలో రాజకీయాలలో ఏదో బలమైన మార్పు రాబోతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరోవైపు రిజర్వేషన్లపై అనుమానాలతో చర్చించుకుంటున్నారు. ఇప్పుడు ఇచ్చిన రిజర్వేషన్లు కచ్చితంగా ఎన్నికల వరకు ఉంటాయ అని మధ్యలో మళ్లీ మార్పులు చేర్పులు జరుగుతాయే మోనని తమకు అనుకూలంగా రిజర్వేషన్ రాకపోతుందా అని ఆశావాద దృక్పథంతో ఎదురుచూస్తున్నారు. రిజర్వేషన్లతో జనం కంటే నాయకులు విపరీతంగా పరేషాన్ అవుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు ఎందుకంటే గతంలో సీనియర్ నాయకులు మండలంలోని జెడ్పిటిసి ఎంపీపీ స్థానాలలో ఆధిపత్యం ప్రదర్శించారు. కానీ ఈసారి ఎస్టీ రిజర్వేషన్ అని ప్రకటనలు వ్యాపించడంతో తమ గుత్తాధిపత్యానికి ఎక్కడ ఇబ్బందులు ఎదురవుతాయి ఉందని ఏ విధంగా మండలంలో రాజకీయాలను శాసించాలని ఇప్పటినుండి తమకు అనుకూలంగా ఉండే వారిని జడ్పీటిసి ఎంపిటిసి ఎంపీపీ పదవులకు ఎన్నికయ్యే విధంగా పావులు కదుపుతున్నారని ప్రజలు చర్చించుకుంటు న్నారు. ఏది ఏమైనా బీర్పూర్ మండల రాజకీయాలు ఎవరికి అంతు పట్టని చాణక్య రాజకీయాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా మండలంలో అభివృద్ధికి పాటుపడే వారు మంచి నాయకుడిగా ఎందుకంటే బాగుంటుంది అని మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసేవారు ఎంపీపీ జడ్పీటిసి పదవులను అధిరోహిస్తే మండల అభివృద్ధికి దోహదపడిన వాళ్ళు అవుతారని ప్రజలలో చర్చ జరుగుతుంది.

## అపచారం..అపచారం..

మొదటిపేజీ తరువాయి



బూట్లు ధరించి బతుకమ్మ ఆడడం చూస్తుంటే వారికి తెలంగాణ బతుకమ్మ పండుగ మీద ఉన్న గౌరవం ఏపాటితో ఈ సంఘటన తెలియజేస్తుందన్నారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని పేర్కొన్నారు.సమాజంలో ఒక బాధ్యతాయుతమైన ఉన్నతమైన హోదాలో ఉండి నలుగురికి ఆదర్శంగా ఉండాల్సిన అధికారులు, ఏకంగా రాష్ట్ర మంత్రులు పాల్గొన్న కార్యక్రమంలో ఈరకంగా ప్రవర్తించడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ ప్రజల ఆడపడుచుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ప్రవర్తించిన మహిళా పోలీసు అధికారులపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ విచారణ జరిపించి,వెంటనే చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ నవజీవన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# దేశభక్తి, హిందూ సంఘటనతోనే దేశ రక్షణ సాధ్యం

దేశంలో దైవ భక్తికి కొరత లేదు.. దేశభక్తి అవసరం

సమాజ సర్వాంగీణ వికాసమే ఆర్.ఎస్.ఎస్ ధ్యేయం

శత జయంతి ఉత్సవాలు, పథసంచలనం లో ఆర్.ఎస్.ఎస్ వక్తల ఉద్బాటన

రాయికల్ ప్రభాతవార్త:


రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాయికల్ నగర శాఖ, మహితాపూర్, భూపతిపూర్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో శతజయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. విశేషంగా మహితాపూర్ 145 మంది గణవేషధారి స్వయం సేవకులతో గ్రామ వీదుల్లో పథసంచలనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ లో ప్రాంత సహవ్యవస్థా ప్రముఖ్ ఘంటా తిర్మల్ జీ, మహితాపూర్ లో జిల్లా కార్యవాహ గొల్కొండ నాగరాజు, భూపతిపూర్ లో గుంటుకుల రమేష్ లు మాట్లాడుతూ దేశభక్తి హిందూ సంఘటన తోనే దేశ రక్షణ సాధ్యం అవుతుందని, దేశంలో ప్రస్తుతం దైవ భక్తికి కొరత లేదని, దేశాన్ని కాపాడుకోవాలంటే దేశభక్తి అవసరమని అన్నారు. హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలని, ఆర్.ఎస్.ఎస్ లేకుంటే ప్రస్తుతం మనము మన దేశమే లేదని, సంఘం దేశంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తోందని అన్నారు. నేడు దేశంలో జరుగుచున్న లవ్ జిహాద్ లోనుండి మన ఆడపడుచులను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని, అనాదిగా వస్తున్న మన కట్టు బొట్టు ఆచారా వ్యవహారాలను మన కుటుంబంలో ఆచరిస్తూ ఆచరింప జేయాలని అన్నారు. సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమోతుందని, విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని



పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తన కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మన సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ ఆచరింపజేయించాలని అన్నారు. రాయికల్ లో 351 మంది, మహితాపూర్ లో 315 మందిలో విశేషంగా మహిళలు 120 మంది, భూపతి పూర్ లో 75 మంది స్వయం సేవకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోమ్ శాఖా మంత్రి బండి సంజయ్ కుమార్‌ని కలిసిన జూలపల్లి మండల బీజేపీ నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త:



బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా అమరగాని ప్రదీప్ కుమార్ నియామకానికి సహకరించిన కేంద్ర హోమ్ శాఖా మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసి కృతజ్ఞతలు తెలపడానికి పెద్ద ఎత్తున కరీంనగర్ తరలివెళ్లిన జూలపల్లి మండల బీజేపీ కార్యకర్తలు నాయకులు.తనను కలిసిన జూలపల్లి బీజేపీ నాయకులతో బండి సంజయ్ మాట్లాడుతూ జూలపల్లి మండల పరిషత్తు, జిల్లా పరిషత్తును కైవసం చేసుకోవాలని బీజేపీ జెండా ఎగరేయాలని తాను అండగా ఉంటానని అన్నారు.బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ తనకి జిల్లా ఉపాధ్యక్షులు గా అవకాశం కల్పించినందుకు సంజయన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల బీజేపీ నాయకులు వేల్పుల ఒదెలు,పొన్నం వెంకటేష్,తీగల అశోక్ గౌడ్,కొల్లూరి స్వామి,కొమ్మ ఐలయ్య,వేంసాని కొమురయ్య,అలుబోజు శ్రీని వాస్,దొడ్డ రాజయ్య,గడ్డం తిరుపతిరెడ్డి,మారం ఐలయ్య,అమరగాని పర్శరా ములు,లక్ష్మీరాజం,సాగర్ యాదవ్,ఇంజపురి సోను,వేల్పుల సతీష్,గుమ్మడి నరేష్,రాజు,రాజేశం, సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా చండీ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం కొలనూరులో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ,సుఖ సంతోషాలతో సిరి సంపదలతో పాడిపంటలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వం ఈ ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోతుది అని అన్నారు ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ పిలుపునిచ్చారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య అధ్యక్షతన అంతర్గాం మండలం పెద్దంపేటలోని పార్టీ కార్యాలయంలో సత్యశోధక్ సమాజ్ 153వ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుల నిర్మూలన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సదస్సులో ఐ.రాజేశం, కోడిపుంజుల జ్యోతక్క, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, కోడిపుంజుల భూమేష్, ఆరుముల్ల తిరుపతి, సమ్మెట తిరుపతి, మాలెం తిరుపతి, ఇ.బాబు, ఎన్.రమేష్, కె.స్వప్న, కె.చంద్రయ్య, పి.అమృతమ్మ, లింగయ్య తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

### కోతుల బెడదతో వ్యక్తి మృతి

ప్రభాతవార్త కొనరావుపేట:



కోతులను వెళ్లకొట్టే ప్రయత్నంలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుద్దాల గ్రామానికి చెందిన బొడ్డు రాజయ్య (60) కొంతకాలం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి ఆరోగ్యం సహకరించక తిరిగి వచ్చాడు. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే ఇంటి దగ్గర ఉండగా కోతల గుంపు ఇంటి పైకి రావడంతో వాటిని వెళ్ళగొట్టే ప్రయత్నంలో ఒక్కసారిగా కోతులు మీదికి రావడంతో గట్టిగా అరిసి కుప్పకూలి పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు చూసి ఆసుపత్రికి తీసుకువెళ్లగా మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. గ్రామంలో విషాదం నెలకొంది. కోతులతో ప్రజలుభయభ్రాంతులకు గురవుతున్నారు. కోతుల బారి నుండి తప్పించాలని అధికారులను గ్రామస్తులు కోరారు.

### గుండె పోటుతో వ్యక్తి మృతి

దిక్కుతోచని స్థితిలో భార్య, ముగ్గురు కూతుళ్లు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన మ్యాదరి చిన్న లచ్చయ్య కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి ఆధారమైన లచ్చయ్య అనారోగ్య కా ణంగా శనివారం రోజున గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణంతో ఆ కుటుంబం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. లచ్చయ్యకు భార్యతో పాటు పెళ్లీడుకు వచ్చిన ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. కుటుంబ పోషణ అంతా ఆయన ఒక్కరి సంపాదనపైనే ఆధారపడి ఉండేది. ఇంటి పెద్ద మరణంతో పూట గడవడమే కష్టంగా ఉన్న ఆ కుటుంబం అప్పుల ఊబిలో చిక్కుకుంది. ముఖ్యంగా, కూతుర్ల పెళ్లిళ్లు, కుటుంబ భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి. ఆర్థికంగా ఏమాత్రం స్థోమత లేకపోవడంతో, ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది.ఈ నిరుపేద కుటుంబానికి దాతలు సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. లచ్చయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరుతున్నారు. మీ చిన్నపాటి సహాయం కూడా వారికి పెద్ద భరోసా అవుతుందని, సహృదయులైన దాతలందరూ స్పందించి, కష్టాల్లో ఉన్న ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, కోశాధికారికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, కార్యవర్గ సభ్యులు తిర్రి సుధాకర్‌లను కొలిపాక శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. సమాజానికి జర్నలిస్టుల సేవలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించి పాత్రికేయ వర్గానికి తన మద్దతు కొనసాగుతుందని తెలిపారు. జర్నలిస్టులు మరింత సౌకర్యాలతో తమ వృత్తిని సాగించేందుకు అవసరమైన సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు 154 రకాల ద్రవ్యాలతో విశేష హారుతులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



వ య గ్ గ ం వ ్య ల మూలపుటమ్మ దుర్గమ్మకు 154 రకాల ద్రవ్యాలతో విశేష హారుతులుసకల చరాచర సృష్టికి ఆదిమూలమైన జగన్మాతకు కోరుట్ల పట్టణ కళ్యాణ ర్థమై మహిళలకు సౌభాగ్యం కొరకు మన దుర్గా దేవాలయంలో (కాలేజ్ గ్రౌండ్) 154 రకాల ద్రవ్యాలతో విశేష హారతులు నిర్వహించారు. గడప లోపలే కులం గడపదాటితే హిందువులం అనే నినాదంతో భక్తులంతా ఏకతాటి పైకి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలో పూల్ వాగు వద్ద బాగా వద్ద కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ నిమజ్జనానికి సర్వం సిద్ధం చేశారు. బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్ల వెంట గుంతలను గూర్చి రోడ్లు చదివి చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ప్రతి ఏడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా 17 సైతంపండుగల సందర్భంగా ప్రతి ఏడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఈ ఏడు సైతం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల వద్ద మహిళలకు చిన్నారులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా నిమజ్జనం చేసుకోవాలని కోరారు.

## దుర్గామాత వద్ద జువ్వాడి పూజలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలో విలీన గ్రామమైన ఏకి న్ పూర్ గ్రామంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన అమ్మవారిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మెట్పపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్, పూదరి నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా త్రిశక్తి మాత ఆలయంలో లక్ష గాజుల అర్చన

**భారీగా తరలివచ్చిన మహిళలు**



**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయంలో అంగరంగ వైభవంగా లక్ష గాజుల అర్చన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి మాత ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా లక్ష గాజుల అర్చన, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దుర్గా దేవి శరన్నవరాత్రులు మహిళలకు పవిత్రమైన రోజు ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం చేసి లక్ష గాజుల అర్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. త్రిశక్తి ఆలయంలో సోమవారం సరస్వతి పూజ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం ఉంటాయని, మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా చండీ హవనం, అన్నదానం, రాత్రి లక్ష పుష్పార్చన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కటుకం గణేష్, వడ్లకొండ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని కాల్వగడ్డ రోడ్డులో ఇటీవల ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి కాలిపోయిన ఇంటిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదివారం సందర్శించారు. బాధితులకు ప్రభుత్వం ద్వారా తగిన సహాయం అందిస్తామని అన్నారు. కృష్ణరావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి తదితరులున్నారు

## మన్నెగూడెంలో ఘనంగా కుంకుమ పూజ

**శ్రీ గణేష్ దుర్గా మండలి ఆధ్వర్యంలో ఉత్సవాలు**

**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో శ్రీ దుర్గాదేవి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా, శ్రీ గణేష్ దుర్గా మండలి ఆధ్వర్యంలో ఆదివారం రోజున కుంకుమ పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ పవిత్రమైన కుంకుమ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నవ దుర్గా సేవాసమితి యూత్ సభ్యులు గోనె రవీందర్, చెక్కరికోట నిరంజన్, నవీన్, కైరంకొండ ఆనంద్, కాటుకం సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## చిలుక, సూర్యప్రభ వాహనాలపై ఊరేగిన శ్రీవారు

**కోరుట్ల, ప్రభాతవార్త :**





శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీవారు. చిలుక వాహనం, స్థానిక ఆదర్శ నగర్లోని అష్టలక్ష్మి మ్ దేవాలయంలో స్వామి వారు సూర్యవాహనాలపై ఊరే గారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామి వారు ఆయా వాహనాలపై పురవీధుల గుండా ఊరేగగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు, బీర్నంది నరసింహాచారి, ఆలయ ఈవో విక్రం, ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ, శ్రీ అష్టలక్ష్మి మ్ ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**




ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు ఉంటాయని ప్రిన్సిపాల్ నాగ సుధారాణి అన్నారు. మండలంలోనిఆదర్శ పాఠశాల శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికీ ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు హార్డవేర్, ఎలక్ట్రానిక్స్ కోర్సులలో శిక్షణ తరగతులు నిర్వహించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు రెండు వారాలు ఇంటర్న్ షిప్ ఒకేషనల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ పర్యవేక్షణలో తరగతులుంటాయని, ఈ అవకాశం సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీమంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆదివారం రోజున మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి గ్రామంలో దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం పొలాస గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ తనకు హోదా ప్రధానం కాదు ప్రజల సేవే ప్రధానమని పొలాస గ్రామంలో ప్రతి అభివృద్ధి పని కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిందన్నారు ఆనాడు శాసన సభ్యుడిగా మంత్రిగా ఉన్న సమయంలో అగ్రికల్చర్ కళాశాల పొలాసకు తీసుకు రావడం పొలాస తిమ్మాపూర్ రోడ్ తో పాటు ఇరు వైపులా రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని గత పది సంవత్సరాలు కనీసం రోడ్ల మరమ్మతులకు తట్టెడు మట్టి పోయాలేని పరిస్థితి గత ప్రభుత్వ నాయకులది అని అన్నారు కాంగ్రెస్ నాయకుడు నందయ్య విమర్శకు గురి అయిన కేసుల పాలు అయిన పొలాస రోడ్ 40 ఫీట్ల రోడ్ విస్తరణ నిర్మాణం చేపట్టారు అని పొలాస గ్రామానికి ఏ అభివృద్ధి చేసిన పొలాసపై నాకున్న అనుబంధం నందయ్య సూచనతో చేశానన్నారుఆనాడు ప్రతి పక్ష నేతగా జగిత్యాల శాసన సభ్యునిగా కరీంనగర్ కేంద్రంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నియోజకవర్గ ప్రధాన సమస్య బోర్నపల్లి వంతెన ప్రతిపాదన చేయగానే కెసిఆర్ 70 కోట్లు రూపాయలు బోర్నపల్లి వంతెనకు నిధులు మంజూరు చేశారని కానీ ఇప్పుడు కొంతమంది అధికారం లేకుండా ఉండలేక అభివృద్ధి ముసుగులో పార్టీలు మారుతున్నారు అని అభివృద్ధి అంటే ఏంటి గత పది సంవత్సరాలు ఎందుకు చేయలేదు అని విమర్శించారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి పొలాస ఫిల్టర్ బెడ్ పున ప్రారంభానికి ముఖ్యమంత్రి ని కలిసి నిధులు మంజూరు చేయించానని నూతనంగా ప్రారంభం అయిన ఏటిసి ఎవరు ఏ హోదాలో ప్రారంభించిన దానికి మూలం ఐటిఐ కళాశాలనేనని ఆనాడు జగిత్యాలకు ఐటిఐ కళాశాల తీసుకు రావడంతోనే ఇప్పుడు ఏటీసీ వచ్చిందన్నారురాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ 2 లక్షల రైతు రుణమాఫీ రైతాంగానికి సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ కొత్త రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల వంటి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు గత ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఒక్క ఇల్లు ఇవ్వలేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలలో ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీలో దూరి కాంగ్రెస్ ముసుగులో కొందరు నేతలు ఉన్నారని అభివృద్ధి కోసం పార్టీ మా రామన్న వారికి కుర్చీలు ఎందుకు అని అన్నారు పొలాస టెంపుల్ నిర్వాహనకు పోలాస గ్రామంలో సరైన వ్యక్తి లేరా,వేరే ప్రాంతం వారిని వేరే పార్టీ వారిని తీసుకువచ్చి ఇక్కడ కుర్చీలో కూర్చోబెట్టడం ఏంటి అని ప్రశ్నించారు గ్రామంలో బ్రాహ్మణులు పురోహితులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ గ్రామానికి సంబంధం లేని వ్యక్తికి పదవులు అంటగట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సిద్ధంగా ఉండాలని కార్యకర్తల అభిప్రాయమే ప్రధానమని సెలెక్ట్ ఎలెక్ట్ పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ అభ్యర్థులను ఎంచుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానం రూపొందించాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

## దుబాయి బతుకమ్మలో అడువాల జ్యోతి

**జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:**



బతుకు తెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉన్నదని మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష ్మణ్ కుమార్ పేర్కొన్నారుగల్ఫ్ తెలంగాణ ఫోరం (జిటిఎఫ్) ఆధ్వర్యంలో శనివారం రాత్రి దుబాయిలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష ్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్మల్ జిల్లావాసి అల్లూరి క్రిష్ణవేణి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ జి వెన్నెల గద్దర్, అతిథులుగా హాజరయ్యారు. దుబాయి, షార్జా లలో ఉన్న తెలుగు ప్రవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకుదెరువు కోసం గల్ఫ్ తదితర దేశాలకు వలస వెళ్లిన, తెలంగాణ ప్రవాసులకు భరోసా ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని జగిత్యాల తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష ్మణ్ ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గల్ఫ్ వలసవ జీవులకు బతుకమ్మ లాంటి భరోసా ఇస్తున్నదని ఆమె అన్నారు. జిటిఫ్ అధ్యక్షులు ఆకుల సురేందర్, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్ కొట్టాల సత్యం గౌడ్, దుబాయి లోని ఎన్నారై ప్రముఖులు బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కళాకారులు బుర్ర సతీష్, అష్ట గంగాధర్, పూజ నాగేశ్వర్ ఆహుతులను అలరించారు.

# జగిత్యాల జిల్లా డ్రైవర్ వెల్ఫేర్ యూనియన్ చైర్మన్ మహమ్మద్ అజిబాయ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





జగిత్యాల జిల్లా డ్రైవర్స్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా కమిటీ చైర్మన్ గా మహమద్ అజి బాయి వైస్ చైర్మన్ సామల్ల పసాద్ కార్యదర్శి అరుముల శ్రీనివాస్ జిల్లా క్యాషియర్ గోవర్ధణ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు గుగ్లాతు శివలాల్ నాయక్ ఉపాధ్యక్షులు వెదిగి కొమురయ్య వన్నెల దాస్ వెంకట రమణ సెకరేటరి రంగ్ సంపత్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యమ గణేష్ ప్రాచార కార్యదర్శి బెజ్జారపు అనిల్ సహాయ కార్యదర్శి మేరుగు నరసింహులు లిగల్ అడ్యావేజర్ సర్వ గంగాధర్ నెమల్ల శ్రీధర్ అడ్యాకేట్ మెట్పల్లి ఎంపికయ్యారు

# స్వర్ణకార సంఘంలో అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర స్వర్ణకార సంఘ ఉపాధ్యక్షులు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జగిత్యాల పట్టణంలో స్వర్ణకార సంఘ భవనం లో ఏర్పాటు చేసిన అమ్మవారిని ఉమ్మడి రాష్ట్ర స్వర్ణకార సంఘము ఉపాధ్యక్షులు ఇల్లేందుల క్రిష్ణమాచారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లా డుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టం గా భావిస్తున్నాను జిల్లాలో స్వర్ణకారులు అన్ని సంఘాలలో అమ్మవారి నీ ప్రతిష్టించుకొని పూజలు జరుపుకోవాలని స్వర్ణకారులు అందరూ కలసి కట్టుగా ఉండాలనిఅందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అలాగే జిల్లా స్వర్ణకార సంఘాన్ని అందరూ కలసి భాలోపేతం చెయ్యాలని ఈ సందర్బంగా మాట్లాడారు ఈ కార్యక్రమం లోపెద్దలు ముమ్మాడి నాగ భూషణం జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘము అధ్యక్షులు ఇల్లేందుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి గంగాప్రసాద్, కోశాధికారి బెజ్జరపు శ్రీధర్, కట్ట విజయ్, ఈశ్వరోజు శ్రీకాంత్, కట్ట నవీన్, గుగ్గిళ్ల సత్యం, పురోహితులు అనిల్ శాస్త్రి, మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షష్టి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



భానువాసరే ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం షష్టి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజెందర్, భారతాల రాజసాగర్, రాజేష్, సత్యనారాయణ, నాయిని విద్యాసాగర్ రావు, సాయి కృష్ణ, ప్రవీణ్, డాక్టర్ ధనుంజయ, శ్రీ శైలం,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కాళరాత్రి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

## బోనాల పండుగ లో అశేష భక్తులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నవమి శరన్నవరాత్రి ఉత్సవాలు అష్ట లక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా ఏడవ రోజు ఆదివారం దుర్గదేవి అమ్మవారికి అతి ప్రీతికరమైన బోనాల పండుగ జాతర ఘనంగా నిర్వహించారు, విచిత్ర వేషధారణతో పోతురాజుల, తాటకి, పెద్దపులుల విన్యాసాలతో అశేష జనవాహిలి మధ్య బోనాల పండుగ,దీపోత్సవం ఘనంగా నిర్వహించారు ..సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది. కనక దుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

# బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసిన భగత్ సింగ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసిన మహావీరుడు భగత్ సింగ్ అని మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాన్స్ జ్యోతి లక్ష ్మణ్ పేర్కొన్నారుపట్టణంలోని 36 వార్డులో భగత్ సింగ్ యువసేన వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు మాజీ మంత్రివర్యులు టీ.జీవన్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మన దేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు ఎందరో మహానుభావులు వీరిలో ఎప్పటికీ గుర్తుండిపోయే మహనీయులు భగత్ సింగ్. ఆయన పేరు వింటే చాలు.. యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది. ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపింది. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే వీరుడు మన భగత్ సింగ్.23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడి తన ప్రాణాలను అర్పించిన ధైర్యశీలి భగత్ సింగ్. సరిగ్గా 1931 భగత్ సింగ్‌తోపాటు విప్లవకారులు సుఖ్ దేవ్, ఈ కార్యక్రమంలో, భగత్ సింగ్ యువసేన సభ్యులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# విధి నిర్వహణలో సూపరింటెండెంట్ కు విరిగిన కాలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండల పరిషత్ లో సూపరింటెండెంట్ గా పని చేస్తున్న ఎండీ ఖాజా మొయినుద్దీన్ శనివారం రోజున విధి నిర్వహణ లో భాగంగా ప్రమాదవశాత్తు ర్యాంపు పై జరి కింద బడటం తో కాలు విరిగింది. శనివారం రోజున రైతు వేదిక లో జరిగిన వివిధ గ్రామాల ఎన్నికల నిర్వహణ కు సంబందించి ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ వార్డు సభ్యుల రిజర్వేషన్ ప్రకటించే కార్యక్రమంలో భాగంగా నివేదిక రిపోర్ట్ అందించే క్రమంలో భాగంగా రైతు వేదిక ర్యాంపు ఎక్కే సమయంలో జారి పడిన ప్రమాదంలో కాలు విరిగింది. వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని హాస్పిటల్ కి తరలించారు. కాలుకు డాక్టర్లు నిర్వహించిన పరీక్ష అనంతరం కాలుకి సిమెంట్ పట్టి వేసినట్లు, 45 రోజుల వరకు విశ్రాంతి అవసరం అని డాక్టర్లు తెలిపినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో సూపరింటెండెంట్ ఖాజా మొయినుద్దీన్ కు ఇలా ప్రమాదం జరగడం పట్ల మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా దుర్గామాతకు రక్తచందన కనక అభిషేకం

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి కల్చరల్,ప్రభాతవార్త:



దుర్గా దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పురోహితులు భాస్కర శర్మ, విదుమౌళి శర్మ, బాలకృష్ణ శర్మల మంత్రో చ్ఛారణలతో ఆదివారం నవరాత్రి ఉత్సవాలు ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఏడవ రోజు దుర్గా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి రక్త చందనం,కనక అభిషేకం నిర్వహిం చారు.అనంతరం పంచామృతాభి .షేకం,అష్టోత్తర శతనామావళి,కలషా పూజ,వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు.అమ్మవారిని కరెన్సీ నోట్ల తో



అలంకరించారు. ఈకార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# దైవ భక్తితో పాటు దేశ భక్తి కలిగి ఉండాలి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

సమాజంలో ప్రజలు దైవ భక్తితో పాటు దేశ భక్తి కలిగి ఉండాలని ముఖ్య వక్త గంటా తిరుమలజి అన్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆజాద్ బస్తి యొక్క ఆర్‌ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు, దసరా ఉత్సవాన్ని స్వయం సేవకులు ఆదివారం పట్టణంలో గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆర్ ఎస్ ఎస్ ముఖ్య వక్త గంటా తిరుమలజీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ 1925వ సంవత్సరంలో విజయదశమి నాడు డాక్టర్ హెడ్గేవార్ ప్రారంభించారని,ఈ 100 సం.లు గా దేశ భక్తులు గా అనేక మంది యువతను ఆర్ ఎస్ ఎస్ తయారు చేసింది అని పేర్కొన్నారు.ఇందులో భాగంగానే అయోధ్య లాంటి గొప్ప ఉద్యమాన్ని నిర్వహించి,రామ మందిరాన్ని నిర్మించామని తెలిపారు.అలాగే ఏడు కొండలను రెండు కొండలు గా అప్పటి ప్రభుత్వం చేసినప్పుడు పెద్ద ఎత్తున స్వయం సేవకులు ఉద్యమం చేసి తిరిగి ఏడుకొండలుగా జీవో వచ్చేటట్లు పోరాటం చేశారని గుర్తుచేశారు. ప్రజలలో రామ సేతు ఉద్యమంలో కూడా సంఘ్ విశేష కృషి చేసిందని,సంఘ్ పంచ పరివర్తన అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.నీ కుటుంబాన్ని కాపాడుకోవాలి,సమాజంలో అందరినీ సమదృష్టి తో చూడాలని,కుల బేధాలు లేకుండా, సమత,మమత,ఏకత మనలో ఉండాలని పేర్కొన్నారు.అలాగే నీ చుట్టూ ఉన్న ప్రకృతినీ,



పర్యావరణాన్ని కాపాడుకోవాలని,కులాల వారీగా విడదీయాలని సమాజము లోకొందరు చూస్తున్నారని,అలాంటి దుష్ట శక్తుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలి అని అన్నారు.స్వదేశీ వస్తువులను సాధ్యమైనంత వరకు మనం వాడాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్యూర్ పోచయ్య,తోపారపు నాగయ్య,మానాల రాజారం, సొప్పరి శ్రీనివాస్,రమాకాంత్, భరత్,వంగరి మధుసూదన్ తోపారపు రాజేందర్,పూదరి నరేందర్ గౌడ్,తోకల సత్యనారాయణ,ద్విజేంద్రనాథ్, బత్తుల జగదీశ్వర్ గౌడ్,కోయల్కర్ రాజ్ కుమార్,స్వయం సేవకులు,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు లయన్స్ క్లబ్ చేయూత

### అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:



మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్ముల శ్రీనివాస్ రావు అధ్యక్షతన ఆదివారం మనోహర్ గార్డెన్ లో వరద బాధితుల కోసం 25 మందికి నెలకు సరిపడే రెండు లక్షల పైగా విలువగల నిత్యావసర వస్తువుల కిట్లను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహరాజు కోదండరాం గారి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ గవర్నర్ సింహరాజు కోదండరామ్,డి సి ఎస్ సింగారెడ్డి వాసుదేవ రెడ్డి డిసిటి గాలిపల్లి వెంకట్ గార్లు హాజరయ్యారు .పంపిణీ కార్యక్రమం అనంతరం లయన్స్ డిస్టిక్ గవర్నర్ సింహరాజు కోదండరాం గ మాట్లాడుతూ ..మెట్పల్లి లయన్స్ క్లబ్ ఈరోజు 25 మందికి వరద బాధితుల కోసం నిత్యవసర కిట్లు నెలరోజులు సరిపడి బియ్యము పప్పులు వండుకోవడం కోసం బాగోన్లు చెంచా లు చీర చెద్దరు వస్తువులు 9 వేల రూపాయల విలువగల నిత్యవసర కిట్టు వస్తువులు 25 మందికి ఇవ్వడం జరిగిందని అలాగే ఉమ్మడి డిస్టిక్ కరీంనగర్ ఆదిలాబాద్ కలిపి 2 లక్షల మంది పైగా క్యాంపు ద్వారా కంటి ఆపరేషన్లు మెట్పల్లి ప్రాంతంలో పదివేల మందికి పైగా కంటి ఆపరేషన్లు ఉచితంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేయడం జరిగిందని అలాగే ఈనెల శుక్రవారం నా ఉచిత ఉపాధ్యాయ శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని ఇది ఎంతో విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తున్న ఉద్దేశంతో చేయడం జరిగిందని అలాగే దాదాపు ఈ నెల రోజుల నుంచి మెట్టుపల్లి లయన్స్ క్లబ్ సేవలు 40 పైగా సేవా కార్యక్రమాలు నెలరోజులు లోపల చేయడం జరిగింది మెట్పల్లి లయన్స్ క్లబ్ డిస్టిక్ లెవెల్ లో మొదటి స్థానంలో ఉందని దీనికి మెట్పల్లి లయన్స్ వారిని అభినందిస్తున్నారని లయన్స్ క్లబ్ 100 దేశాలకు పైగా సేవా కార్యక్రమాలు అందిస్తుందని లయన్స్ క్లబ్ పేదల కోసం సేవ చేయడమే కర్తవ్యం గా లయన్స్ క్లబ్ సభ్యులు సైనికులుగా సొంత ఖర్చులతో ముందు ఉంటారని అన్నారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ జైపాల్ రెడ్డి, కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్,ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, పోహార్ తుకారాం,మర్రి భాస్కర్,బొమ్మెల శంకర్,ఆర్మోండర్ గంగాధర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వెంగలపూర్ లో వైభవంగా దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని వెంగలపూర్ గ్రామంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.గ్రామం లో దుర్గ మాత ఉత్సవాలు మొదటిసారి నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామానికి చెందిన కొండ్ర గంగారెడ్డి, మంగ దంపతులు అమ్మవారి విగ్రహంతో పాటు, పంచలోహంతో తయారుచేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం, 50 వేల రూపాయలను



నవదుర్గ సేవ సమితి సభ్యులకు అందజేశారు. వెంగలపూర్ గ్రామంలో గ్రామ ప్రజల క్షేమం కోరి మొట్టమొదటిసారి నిర్వహిస్తున్న దుర్గామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఆర్థిక సహకారం అందించిన దాత గంగరెడ్డి దంపతులకు గ్రామస్తులు, నవదుర్గ సేవ సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

మల్లాపూర్,ప్రభాతవార్త:



దేశానికి మహాత్మా గాంధీ చూపించిన సేవే మార్గం అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు అలవార్చుకోవాలని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలాల జల పతి రెడ్డి అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సేవాదళ్,పిసిసి సేవాదళ్ విభాగంరాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువాడి నర్సింగరావు,రాష్ట్ర సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలో ఆది వారం జెండా ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్,నర్సయ్య,ఎర్ర భూమయ్య,మర్రిపెల్లి మల్లయ్య,రామ లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల మన్నన పొందిన పీఎం మన్‌కి బాత్

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్.

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:



పీఎం మన్ కీ బాత్ కార్యక్రమం దేశ ప్రజల మన్ననలను పొందిందని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ అన్నారు.పట్టణంలోని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు నివాసంలో ఆదివారం పీఎం మనకి బాత్ కార్యక్రమం కోసం ఏర్పాటుచేసిన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ..ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలతో ఆయన మనసులోని మాటను పంచుకోనున్నారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ,పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్ , కుడుకల రఘు, గుంటుక హనుమాన్లు, భోగ దత్తు, ఎదులాపురం కుమార్, బీజేవైఎం నాయకులు గోపనవేణి రమేష్ యాదవ్, కలిగోట శ్రీకాంత్, బిమన్నాతి విజయ్,సాదుల విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా బుగ్గారం ఊరంతా బోనాల పండగ

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శ్రీ నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో ఇంటింటా బోనాల పండుగ కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగా ఇంటింటికో బోనం అమ్మవారికి సమర్పించుకున్నారు ముందుగా బుగ్గారం ఇలవేల్పు శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ దర్శించుకుని దుర్గామాత వరకు మాతలు బోనం ఎత్తుకొని నృత్యం చేసుకుంటూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సమర్పించుకున్నారు దుర్గామాత దీక్షపరులు అందరూ కలిసి తీర్థ ప్రసాదాలు తో అమ్మవారి కృపకు పాత్రులయ్యారు

# సహకార సంఘ పరిధిలో 95 శాతం రుణాలు వసూళ్లు

### కొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు భూపతి సురేందర్

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:గంభీరావుపేట మండలం కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో 95 శాతం రుణాలు వసూళ్లు చేసినట్లు సింగిల్ విండో అధ్యక్షుడు భూపతి సురేందర్ తెలిపారు. సహకార సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘం పరిధిలోని 79 మంది రైతులకు దీర్ఘకాలిక రుణాల కింద రూ. 3,36,22,000 అందజేసి 94.56 శాతం రుణాలు వసూలు జరిపినట్లు తెలిపారు. స్వల్పకాలిక రుణాలు 758 మంది రైతులకు రూ. 7,37,62,307 అందించి వారి ద్వారా 95 శాతం రుణాలు వసూలు చేసినట్లు వివరించారు. ఈ సంవత్సరం సింగిల్ విండో ద్వారా రూ. 33,49,711ల ఎరువుల వ్యాపారం జరిపినట్లు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించినట్లు పేర్కొన్నారు. రైతుల సహకారంతోనే సహకార సంఘాలు అభివృద్ధి చెందుతాయని, సహకార సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్క రైతు తోడ్పడాలని కోరారు. సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్లు గౌరనేని భగవంత రావు, వంగ శ్రీనివాస్ రెడ్డి, నరసయ్య పాతూరి బాల్రెడ్డి యశోద, సంఘ కార్యదర్శి జే రాజయ్య, మానిటరింగ్ అధికారి గౌసుద్దీన్ లతోపాటు సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎస్సైగా మల్లారెడ్డిపేట వాసి ఎంపిక

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మెతుకు సంతోష్ కుమార్ ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రాములుకళావతి దంపతుల పెద్ద కుమారుడు సంతోష్ కుమార్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2లో ఎక్సైజ్ ఎస్సైగా సెలెక్ట్ అయ్యారు. సంతోష్ కుమార్ దీంతో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. మొదటి ఉద్యోగం సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ గా, రెండవ ఉద్యోగం ఎక్సైజ్ కానిస్టేబుల్ గా, మూడవ ఉద్యోగం గ్రూప్ నాలుగు లో ఉద్యోగం సాధించి ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరీ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నారు. వెలువడిన గ్రూప్ 2 ఫలితాలలో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికైన గ్రామ ప్రజలు, కుటుంబ, బంధుమిత్రులు అభినందిస్తున్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కార్యవర్గం ప్రమాణ స్వీకారం

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :*



సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం విద్యానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఆలయం గౌరవ అధ్యక్షులు ముఖ్య సలహాదారుల సమక్షంలో దేవాలయం కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. కార్యవర్గం అధ్యక్షుడు చేరాల ప్రసాద్ ఉపాధ్యక్షులు పృథ్వీధర్ , గాజుల శ్రీనివాస్, పయ్యావుల శ్రీనివాస్ , మాదిరెడ్డి, అంజనాదేవి, దూస ఈశ్వరి, ప్రధాన కార్యదర్శి పుప్పాల ముకుందెష్ , కోశాధికారి మామిడాల శ్రీధర్ , సహాయ కార్యదర్శిలు లింగంపల్లి సతీష్,గోనె రాజేష్, దూస ప్రభాకర్,జిందం కావ్య , చకినాల లలిత , ప్రచార కార్యదర్శులు రాయుళ్ల వేణు, చింతగింది శ్యాం కుమార్, ఎలిగేటి లలిత సాంస్కృతిక కార్యదర్శులు దిలీప్,గడ్డం దేవయ్య, బైరి శ్రీనివాస్, తోట మంజుల సభ్యులు గా దూస శ్రీకాంత్ ,రాజారావు, బొల్లి మురళి, మేరుగు శేఖర్, సిరిమల్లె శ్రీహరి,బైరగోని సురేందర్ గౌడ్, తోట శివ, పెరుమాండ్ల మనోహర్ గౌడ్, వడ్డేపల్లి అనసూయ,సంధిరి లక్షి ్మ, కట్ల రేవతి, బైరీ స్వర్ణలత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,దేవాలయం గౌరవ అధ్యక్షుడు దూస భూమయ్య, ముఖ్య సలహాదారులు వెలుముల తిరుపతిరెడ్డి,మామిడాల కృష్ణ, బొల్లి రామ్మోహన్, జిందం దేవదాస్, చిట్నేని శ్రీనివాసరావు,గోశిక శ్రీనివాస్, మెరుగు పుతిలి భాయ్ ఆలయ అర్చకులు సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# చిటికెనకు జాతీయ సాహిత్య తొలి పురస్కార ప్రధానం

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవా సిరిసిల్ల*



పట్టణానికి చెందిన పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసెర్చ్ ఫోరం సభ్యుడు డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్కి డా. వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య తొలి పురస్కారం ప్రధానం చేశారు. సాహిత్య సేవలను గుర్తించి అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం అఫ్జల్ గంజ్ హైదరాబాదులో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ అధ్యక్షులు డా. రియాజ్ అలీ, పద్మశాలి అన్నసత్రాల మార్గదర్శకులు చిలువేరి కాశీనాథ్, అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, బైరి శ్రీనివాస్ లు శాలువా, మెమెంటో, వస్త్ర కిరీటం పూలమాల, ప్రశంసా పత్రాలతో కిరణ్ కుమార్ను ఘనంగా సత్కరించారు.

# నేడుప్రజావాణి రద్దుఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త : జిల్లాలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందనే వాతావరణ శాఖ సూచనలు, జిల్లాలోని పలు చోట్ల సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించి ప్రజావాణికి రావద్దని సూచించారు.

# హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ కు గడువు లేదు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :వాహనాల నంబరు ప్లేట్ల మార్పుపై వాహనదారులు ఆందోళన చెందవద్దని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష ్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్(హెచ్ఎస్ఆర్పీ)లు బిగించేందుకు ఎలాంటి గడువు విధించలేదని స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీలోగా హెచ్ఎస్ఆర్ పీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని లేకుంటే రవాణా, పోలీసు శాఖల ఆధ్వర్యంలో జరిమానాలు విధిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని తెలిపారు. వాహనాలకు నంబరు ప్లేట్ల మార్పు అంశం ఇంకా ప్రభుత్వ పరిశీలనలోనే ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని డీటీఓ సూచించారు.

# బిజెపి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పా రెడ్డ, బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు. మహిళలు తీర పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మలను ఆడుకున్నారూ అరకుల సుధ , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోదాసు మాధవి , కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడేపు రవీందర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా సెక్రెటరీ హరీష , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ , జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు మాధవి , సిరిసిల్ల పట్టణం మహిళా మోర్చా అధ్యక్షురాలు వైశాలి , ఎల్లారెడ్డిపేట మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పూర్ణిమ , బిజెపి సీనియర్ నాయకురాలు పోకల భవాని , జయ, కౌసల్య ు పాల్గొన్నారు




# అనాథ పిల్లలకు మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని పెద్దలింగాపూర్ గ్రామం లోని అనాథ పిల్లలకు బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ ఆదివారం ఆర్థిక సాయమందించారు. గ్రామములో తండ్రి లేక తల్లిని కోల్పోయిన కోలపురం పావని,శీలం వివేక్,బాలసాని చరణ్,నర్ర సహాస్ర,శీలం సుమలత,శీలం మహేశ్,వెగ్గళం స్వాతి,వెగ్గళం వెన్నలకు ఒక్కొక్కరికి వేయి రూపాయల చొప్పున నగదు అందించారు.దాదాపు ఏడు సంవత్సరాల నుండి పండుగ సందర్భంగా చిన్నపాటి సాయం అందిస్తున్నట్లు తెలిపారు.

# పేదింటి బిడ్డకు పెద్ద కొలువు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని ఓ మారుమూల గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ పెద్ద కొలువును సంపాదించాడు.ఇల్లంతకుంట మండలములోని దాచారం గ్రామానికి చెందిన మిందే లక్షి ్మ రాజుల కుమారుడు రవితేజ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్1ఫలితాల్లో సత్తా చాటి ఏకంగా డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సంపాదించాడు. రవితేజ తండ్రి జీవిత భీమాలో ఏజెంట్ గా,తల్లి ఇంటి పని చేస్తూ తన కుమారున్ని ఉన్నత చదువులు చదివించారు.గ్రామములో ఉన్న తన కున్న కొద్ది పాటి వ్యవసాయ భూమిని సేద్యం చేసుకుంటూ వచ్చిన అతికొద్ది సంపాదనతో రవితేజ ఉన్నత చదువుల కోసం తల్లిదండ్రులు ఖర్చు చేశారు.పై చదువులు అభ్యసిస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమైన రవితేజ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ప్రస్తుతం కామారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన రవితేజ ఖ్యాతిని తీసుకువచ్చారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా రవితేజ బాటలో నడవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



# పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని ఆయా గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం పర్యటించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముస్కానిపేటలో కొలువైన దుర్గా మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.పొత్తూరు గ్రామ శివారులో ఉన్న బ్రిడ్జి నుండి వాగులోకి దిగి ప్రజలు పుణ్య స్నానాలు ఆచరించడానికి దారి సరిగా లేక పోవడముతో సిసి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ అధికారులకు సూచించారు. అనంతరం వెంకట్రావు పల్లె, గొల్లపల్లె గ్రామాల్లో ఇటీవల అనారోగ్యం తో మరణించిన కుటుంబాలని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపిపి రమణారెడ్డి,అంతగిరి,పసుల వెంకట్,పర్శరావ ులు,తిరుపతి,సురే ందర్,విజయ్ ఉన్నారు.

# గంభీరావుపేటలో బతుకమ్మ ఏర్పాట్లు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం జరిగే సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మండల కేంద్రంలోని వెంకటాద్రి, నమాజ్ చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జనం పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారము పంచాయతీ సిబ్బంది వీధిలైట్లు, బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుద్ధ్య ఏర్పాట్లు నిర్వహించారు. ఇకపోతే స్థానిక నమాజ్ చెరువు కట్టపై ఉన్న మడేలయ్యా ఆలయం వద్ద బురద కూపంగా ఉందని పంచాయతీ సిబ్బంది మొరం పోసి దారిని శుభ్రం చేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.



# ఆలయ నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ పోలాస పౌలేష్తేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్తలు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పురాతనమైన కాకతీయుల కాలం నాటి పోలాస ఆలయ నూతన కార్యవధ్ధర్మకర్తలలో 7గురిలో ముగ్గురు పోలాస వాస్తవ్యుల నిధర్మకర్తలు నూతన కార్యవర్గ రాజకీయం చేయడం బాధాకరమన్నారు గత ధర్మకర్తల పాలనలో ఆలయం అభివృద్ధి చెందిందని నూతన ధర్మ కర్తల కాలంలో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మెన్ దామోదర్ రావు,మాజీ ఎంపీపీ పాలేపు రాజేంద్ర ప్రసాద్ ధర్మకర్తలు భారతపు భూమన్న,అనుపురపు సత్యానా



రాయణ,మర్రిపెల్లి కొండల్ రావు,రంగు రాజయ్య ,కొండపల్కల వినీత,డా.పుట్ట నాగరాజు అర్చకులు రామోజ్వల గోవర్ధన్,మాజీ సర్పంచ్ లు చిర్ర నరేష్,మేళ్ల శంకర్,మాజీ ఎంపిటిసి దమ్మ సురేందర్ రెడ్డి,జయరాం సురేష్,రామ్ శంకర్,ఆరె భూమయ్య మాజీ ఉప సర్పంచ్ మహేష్, గంగన్న,గాదె శ్రీను భక్తులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా షహీద్ భగత్ సింగ్ జయంతి

### నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు, అత్యంత ప్రభావశీలి అయిన విప్లవ కారుడు భగత్ సింగ్ కి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ యువతలో చైతన్యం నింపి జాతీయ ఉద్యమానికి ఉత్తేజితులను చేసిన యోధుడు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిన కుటుంబంలో జన్మించాడు దేశ స్వాతంత్రం కోసం చిన్నతనంలోనే తన ప్రాణాలను త్యాగం చేశాడు. అందరి యువకుల్లా పెళ్లి చూసుకొని జీవితాన్ని గడపాల్సిన వయసులో పరాధీనమైన తన మాతృభూమి విముక్తికై ప్రాణాలోడ్డిన త్యాగశీలి. క్షమాపణ కోరితే ఉరిశిక్ష రద్దయ్యే అవకాశం ఉన్నప్పటికీ నిరాకరించి మరణాన్ని చిరునవ్వుతో ఆహ్వానించిన గొప్ప దేశ భక్తుడు అని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, గాజుల నగేష్, వేముల పొచ్చామల్లు, వేముల దేవారజం, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం, కృష్ణ, బోందుకురి శ్రీనివాస్, పరంకుషం నరేందర్, చంద్రశేఖర్, కొత్తాకొండ బలన్న, నాయిని సంజీవ్ మరియు భగత్ సింగ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

# పూర్వ విద్యార్థుల చేయూతతో రూపుదిద్దుకున్న బాల క్రీడా ప్రాంగణం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

20 ఏళ్ల క్రితం జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో విద్య నభ్యసించారు. ప్రస్తుతం దేశ, విదేశాలలో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ జీవితములో స్థిరపడ్డారు. విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో తాము ఉన్నత స్థానంలో నిలవడానికి కారణమైన తల్లి లాంటి పాఠశాలకు తమ వంతుగా ఏదైనా సహాయం చేయాలని సంకల్పించారు. వారి ఆలోచనలకనుగునంగా పాఠశాల ఆవరణలో పూర్వ ప్రాథమిక విద్యార్థుల కోసం క్రీడా ప్రాంగణాన్ని తయారు చేసి చిన్నపిల్లలను పాఠశాలకు ఆకర్షించే విధంగా ఆకర్షణీయమైన ఆట వస్తువులు, క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేశారు. ఆదివారం గీతా విద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 1994 95 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం సందర్భంగా పూర్వ ప్రధాన ఆచార్య న్యాలమడుగు శంకరయ్య చేతుల మీదుగా క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకొని క్రీడా ప్రాంగణంలో చిన్న పిల్లల మాదిరిగా ఆడు కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గీతా విద్యాలయం పాఠశాలలో తమకు విద్యతో పాటు క్రమశిక్షణ అనుశాసనం దేశభక్తి లాంటి విషయాలను ఆచార్యులు బోధించడం వల్లే తాము జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగామని తెలిపారు. ముందు ముందు కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని



అందిస్తామన్నారు. పాఠశాలకు బాలల క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థులను పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర సంఘచాలక్ జిడిగే పురుషోత్తం,గీతా విద్యాలయం కమిటీ సభ్యులు లక్ష్మణరావు, అశోక్ రావు, మహిపాల్ రెడ్డి,అరుణ్ పాఠశాల ప్రధానాచార్య శివకుమార్, పూర్వ విద్యార్థులు పాక శ్రీనివాస్, పూట్కూరి రామకృష్ణారెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, అనంత్, భాగ్యలక్ష్మి, షర్మిల, శ్రీలత, నక్కల రవీందర్ రెడ్డి, రేగొండ ప్రసాద్, పూర్వ ఆచార్యులు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

---

# సెలవుల్లోనూ పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

### -పాఠశాల అభ్యున్నతి ధ్యేయంగా పనిచేస్తున్న హెచ్ఎం జూపాక సుదర్శన్

**బీర్పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్దసరా సెలవుల్లో పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నరు. రాష్ట్రంలో అన్ని పాఠశాలకు ప్రభుత్వ సేవలు ప్రకటించినారు. కానీ పాఠశాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న బీర్పూర్ మండల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఆదివారం రోజున పిఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం దసరా సెలవుల్లో విద్యార్థులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఐదు రోజుల నుండి పాఠశాలకు వెళ్లి టాయిలెట్స్ రిపేరింగ్ చేయించడం, హ్యాండ్ వాష్ బేసిన్ ఏర్పాటు చేయడం, టాయిలెట్స్ కు పెయింటింగ్ వేయించడం మరియు రేన్ వాటర్ సిస్టం ఏర్పాటు చేయించడం,ఇంకుడు గుంతలు తవ్వించడం చేస్తున్నారు. ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో నాటిన మొక్కలకు జాలి కట్టించడం సంరక్షించడం, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో దసరా సెలవుల్లో పాఠశాలకు వెళ్లడం జరిగిందని జూపాక సుదర్శన్ తెలిపారు.తెలియజేశారు. ఇందులో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ప్రధానో పాధ్యాయులు జూపాక సుదర్శన్, టాయిలెట్స్ రిపేరింగ్ చేసినవారు ప్లంబర్, ఎలక్ట్రీషన్ రవి, పెయింటర్స్ పూడూరి గంగ రవి, పూడూరి నరేష్ మరియు మేస్త్రి రాజన్న , లేబర్స్ పాల్గొన్నారు. సెలవుల్లో కూడా పాఠశాలకు వచ్చి సొంత ఇల్లు లాగా చూసుకుని పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు సౌకర్యాలు ఏర్పాటుచేసి కృషి చేస్తున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



---

# జగిత్యాల వార్త



## ఘనంగా షహీద్ భగత్ సింగ్ జయంతి

### నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు, అత్యంత ప్రభావశీలి అయిన విప్లవకారుడు భగత్ సింగ్ కి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయ కులు ముదిగంటి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ముదిగంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువతలో చైతన్యం నింపి జాతీయ ఉద్యమానికి ఉత్తేజితులను చేసిన యోధుడు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిన కుటుంబంలో జన్మించాడు దేశ స్వాతంత్రం కోసం చిన్నతనంలోనే తన ప్రాణాలను త్యాగం చేశాడు. అందరి యువకుల్లా పెళ్లి చూసుకొని జీవితాన్ని గడపాల్సిన వయసులో పరాధీనమైన తన మాతృభూమి విముక్తికై ప్రాణాలోడ్డిన త్యాగశీలి. క్షమాపణ కోరితే ఉరిశిక్ష రద్దయ్యే అవకాశం ఉన్నప్పటికీ నిరాకరించి మరణాన్ని చిరునవ్వుతో ఆహ్వానించిన గొప్ప దేశ భక్తుడు అని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, గాజుల నగేష్, వేముల పొచ్చామల్లు, వేముల దేవారజం, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం, కృష్ణ, బోందుకురి శ్రీనివాస్ , పరంకుషం నరేందర్, చంద్రశేఖర్, కొత్తాకొండ బలన్న, నాయిని సంజీవ్ మరియు భగత్ సింగ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన అన్నమాచార్య గానామృతం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపు కోదండ రామాలయం సువర్ణదుర్గ అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన అన్నమాచార్య గానామృతం కార్యక్రమం ఆహుతు లను అలరించింది. ప్రముఖ సంగీత శిక్షకులు సిరిపురం రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయని "పాడుతా తీయగా" ఫేమ్ శ్రీకృతి బృందం ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు భక్తులను అలరింప చేశాయి.ఈ కార్యక్రమంలో సువర్ణ దుర్గ సేవా సమితి నిర్వాహకులు రామ్ గోపాల్, స్రవంతి, యతీశ్వరి నీలవేణి, కవిత, రజిని తదితరులు పాల్గొన్నారు.

## తుంగూరు వేణుగోపాలస్వామి కృష్ణ భజన మండలి నూతన కమిటీ ఎన్నిక

**బీర్పూర్ ప్రభాతవార్త:**



జన్నారం మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ సాంస్కృతిక శాఖ స్టేట్ అధ్యక్షులు దేశముక్ పాండే గారి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు దురిషెట్టి వెంకటాచారి , సెక్రటరీ రమేష్ చారి వారి ఆధ్వర్యం లో ఆదివారం రోజు తుంగూర్ శ్రీ వేణుగోపాల కృష్ణ భజన మండలి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఇందులో నూతనంగా ఎన్నికైన వారు. అధ్యక్షులుగా గట్ల లక్ష్మన్ గారు,ఉపాధ్యక్షులు గా ఆడేపు సత్తన్న,జనరల్ సెక్రటరీ గా మాడిషెట్టి ప్రభాకర్ గారూ,సెక్రెటరీ గా ఉయ్యాల కిషన్ గార్లను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమమును ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పూర్వం నుండి ఉన్నా యక్షగాన, భజన ,వీధి నాటకాలు అన్నీ కళారంగాలు అంతరించిపోతున్నాయి. ప్రస్తుతం ఉన్న ఇంటర్నెట్ ప్రపంచంలో కళలు,కళాకారులు అంతరించిపోతున్నాయి. కావున కళాకారులను ఆదరించి యక్షగాన, భజన,వీధి నాటకాల కళలను బ్రతికించాలని వారు కోరారు.ఇట్టి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి యక్షగాన,భజన,వీధి నాటకాల కళాకారులు అందరూ పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దుకలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందనే వాతావరణ శాఖ సూచనలు, జిల్లాలోని పలు చోట్ల సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించి ప్రజావాణికి రావద్దని సూచించారు.

# పారిశుధ్య కార్మికులకు దుస్తువుల పంపిణి..-

**పెద్ద మనసు చాటుకున్న మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ, దసరా సందర్భంగా మన్నెంపల్లి



మాజీ ఉప సర్పంచ్ పెద్దమనసు చాటుకున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించే కార్మికులకు దసరా పండుగ కానుకగా కొత్త బట్టలను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేసే సేవలు మరువలేని అని వారి వల్లనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని, వ్యాధులు దూరమవుతున్నాయని పేర్కొన్నారు. ఏటా పారిశుధ్య కార్మికులకు తన వంతు సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి,మున్న నూరి గోవిందరావు, బూడిద వేణుకుమార్,నార్ల అశోక్,అక్కెపెల్లి కొమురయ్య,గుర్రాల వెంకటయ్య, సుధాగోని శ్రవణ్,సానగొండ ఆయిలయ్య,దుర్గం మధునయ్య, కొలిపాక రాజయ్య, సానగొండ సది, కారోబర్ అశోధ సురేష్, గీకురు రాములు,మరియు పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాతృభూమి సేవ కోసమే ఆర్ఎస్ఎస్....

**జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ జి....**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

భారతదేశాన్ని ఆర్ఎస్ఎస్ మాతృభూమిగా భావిస్తుందని , మాతృభూమి సేవకోసమే వందేళ్లుగా ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందని జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ జి తెలిపారు.తిమ్మాపూర్ ఖండ విజయదశమి ఉత్సవము ఆదివారం మహాత్మ నగర్ లో గల శ్రీ తాపాల లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘం ప్రారంభించి ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుందన్నారు. డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ నేడు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. దేశంలోని అన్ని జిల్లాలు , మండలాలు, గ్రామాలలో ఆర్ఎస్ఎస్ శాఖలు కొనసాగుతున్నాయని , కోట్లాదిమంది స్వయం సేవకులు నిరంతరం సమాజ , దేశసేవ కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని ఆర్ఎస్ఎస్ భావిస్తుందన్నారు. అందులో భాగంగా సామాజిక సమరాస్యత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ లను వివరించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవంలో భాగంగా స్వయం సేవకులు తమ తమ ప్రాంతాలలో పంచ పరివర్ధన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్నారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి ఆధ్యాత్మిక గురూజీ , శ్రీ గోకులం గోశాల వ్యవస్థాపకులు రాకాడి మాట్లాడారు. ప్రోగ్రాంలో భాగంగా ఆయుధ పూజ, అందరికీ "షమ్మీ బంగారం" అందించారు. ఈ కార్యక్రమంలోఖండ కార్యవహా ఆవుల కుమార్ జి, ఖండ శరీరక్ ప్రముఖ్, కొయ్యడ రవిచంద్ర, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కొంటు సంపత్, ఖండ సేవా ప్రముఖ్ గాజుల అజయ్, రావుల సత్యనారాయణ,మురళి,తిమ్మాపూర్ ఉప మండలం ప్రముఖ్ కన్నం సాయి కృష్ణ , స్వయం సేవకులు పాల్గొన్నారు.



# సిఆర్పిఎఫ్ జవాన్ ఉద్యోగం సాధించిన యువకుడికి మిత్రుల సన్మానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి కుమార్



ఇటీవల సిఆర్పిఎఫ్ జవానుగా ఉద్యోగం సాధించగా ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు ఆదివారం గ్రామంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంపత్, శ్యామ్, వంశీ, సాయికుమార్, మహేష్ ,కుమారస్వామి, సాగర్,సంపత్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా యావత్తు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పలని,బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు.ఆదివారం కరీంనగర్ తెలంగాణ చౌక్ లో బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ ఆధ్వర్యంలో మహిళలు,



పార్టీనాయకులు,కార్యకర్తలతో కలిసి వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బతుకమ్మ పండుగ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయకపోవడానికి నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తూ,బతుకమ్మ పాటలను ఆడి పాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ పండుగకు పంపిణీ చేసిన చీరలను బిఆర్ఎస్ పార్టీ మహిళలు ధరించి వచ్చి నిరసనను తెలిపారు. చల్ల హరిశంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్నీ మహిళలను,రైతులను,ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.తెలంగాణ ప్రజలకు అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా,కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.

# సమస్య పట్టని పాలకులు, అధికారులు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లో ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరు గత కొన్ని రోజుల నుండి అలానే ఉండటం వలన ప్రయాణీకులు, వాహన దారులు, బాటసారులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు. గతం లో పరిపాలించిన ప్రజా ప్రతినిధులు, ప్రస్తుత స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి సదరు సమస్యకు పరిష్కారం చూపెట్టలేకపోవడం పై విభిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇలా రోజుల తరబడి వర్షపు నీరు నిలవడం, అది కాస్త మురికి నీరుగా మారడం వలన ప్రాంతం అంతా దుర్వాసన వస్తుందని ఫలితం గా అనారోగ్య బారిన పడుతున్నామని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అయ్యా మండల అధికారులారా ప్రత్యక్షంగా వెళ్లి సమస్య చూడండి, గ్రామస్థులతో మాట్లాడి వెంటనే పరిష్కారం చూపించండి లేదంటే కలెక్టర్ కు త్వరలో ఫిర్యాదు చేస్తామని అంటున్నారు.



**కరీంనగర్ వార్త**

# అమ్మకి కానుక..ఈ డీఎస్పీ ఉద్యోగం..

**ఉద్యోగం సాధించిన మహేశ్వరికి ఘన స్వాగతం.. భారీ ర్యాలీ,**

**సన్మానం చేపట్టిన గ్రామస్తులు, నేతలు**

మానకొండూర్, ప్రభాతవార్త :

చిన్న తనములోనే తండ్రి ని కోల్పోయిన అన్నీ తానై సాకిన తల్లి కి గ్రూప్ 1 పోటీల్లో డీ ఎస్పీ ఉద్యోగం సాధించి, అమ్మకు కానుక గా ఇచ్చిన కూతురు ను గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు.మానకొండూర్ గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మోదంపల్లి మహేశ్వరి అనే యువతి గ్రూప్ 1 లో ఉత్తీర్ణత సాధించి డిఎస్పి ఉద్యోగం సాధించింది.ఉద్యోగం సాధించి నియామక పత్రం అందుకుని ఆదివారం



స్వగ్రామానికి రావడంతో బంధువులు,గ్రామస్తులు,నాయకులు యువతికి ఘనంగా స్వాగతం పలికి టాప్ లెస్ జీపులో ఊరేగించారు.మానకొండూర్ కు చెందిన మోదుంపల్లి లక్ష్మయ్యశంకరమ్మ దంపతుల కూతురు మహేశ్వరి పట్టుదలతో చదువుకుని గ్రూప్ 1 లో 474 ర్యాంక్ సాధించి ఉద్యోగం సాధించారు.గత ఏడు సంవత్సరాలుగా కఠోర దీక్షతో చదువుకుని ఉద్యోగం సాధించడం పట్ల ఆమె తల్లి ఆనందానికి అవధులు లేవు.నిరుపేద కుటుంబంలో జన్మించిన మహేశ్వరి పాఠశాల విద్యను 1వ తరగతి నుండి 4వ తరగతి రేకొండలో చదివారు.4వ తరగతి నుండి 7వ తరగతి మానకొండూర్ వేద పాఠశాలలో చదివారు.8వ తరగతి నుండి 10 వ తరగతి కరీంనగర్లోని విద్యానగర్ లో చదువుకున్నారు.ఇంటర్మీడియట్ కరీంనగర్ లయోల కళాశాల,కరీంనగర్లోని ప్రభుత్వ మహిళా కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి,గోదావరి ఖనిలోని యూనివర్సిటీ పిజి కాలేజీలో ఎంఎస్సి ఫిజిక్స్ పూర్తి చేశారు.మహేశ్వరి తండ్రి లక్ష్మణ్ ఆరు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఒక్కగానొక్క కూతురు మహేశ్వరిని తల్లి శంకరమ్మ ఇళ్లల్లో పని చేస్తూ ఉన్నత చదువు చదివించారు. ఆ తల్లి పడుతున్న కష్టాన్ని చూసిన కూతురు ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించింది. మానకొండూర్ కు వచ్చిన మహేశ్వరిని స్థానిక సిఐ సంజీవ్,రిజర్వుడు ఇన్స్పెక్టర్ రమేష్,మాజీ జడ్పీటీసీ సభ్యుడు తాళ్ళపల్లి శేఖర్,కాంగ్రెస్ నాయకులు గసిగంటి సంపత్,ఇర్ఫాన్,మడుపు ప్రేమ్ కుమార్,కోండ్ర సురేష్,రామగిరి అంజి,మోదుంపల్లి శేఖర్,ఎల్. రాజు, రొడ్డ అంజి,ఇస్కుల్ల అంజి,బాబు,బొమ్మెరవేని మల్లయ్య,కుటుంబ సభ్యులు,బంధువులు,గ్రామస్తులు అభినందించి,ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా చెరువుకట్ట వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తూర్పు దర్వాజా వద్ద ఉన్న డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి డి.ఎస్.పి మహేశ్వరి పూలమాలలు వేసి పాదాభివందనాలు చేపట్టారు. ఆమె తల్లి శంకరమ్మ ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. అనంతరం గ్రామస్తులు కుటుంబ సభ్యులు డీఎస్పీగా ఉద్యోగం సాధించిన మహేశ్వరుని జీపులో ఎక్కించి గ్రామంలో ఊరేగింపుగా భారీ ర్యాలీ చేపట్టారు.

# సీడ్ ప్లాంట్ లో దొంగలు పడ్డారు..

మానకొండూర్: ప్రభాతవార్త:

మండలంలోని ముంజంపల్లి గ్రామ పరిధిలోని ఓ సీడ్ ప్లాంట్ లో శనివారం చోరీ జరిగినట్లు ప్లాంట్ ఇంచార్జి సతీష్ మానకొండూర్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేసాడు.సింధూర్ సీడ్ ప్లాంట్ లో గుర్తు తెలియని వ్యక్తులు సుమారు రూ. 20 వేల విలువ గల సెల్ ఫోన్, విలువ గల వస్తువులు ఎత్తుకెళ్లినట్లు క తెలిపారు.ఫోన్ చోరీపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సతీష్ తెలిపారు.

## పకృతిని దైవంగా పూజించే పవిత్ర పండుగ సద్దుల బతుకమ్మ.. ఓడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**


తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మహిళలకు పవిత్రమైన పుట్టింటి పండుగ ఈ సద్దుల బతుకమ్మ పండుగ. మహిళలు పూలను, ప్రకృతిని దైవంగా భావించి, తొమ్మిది రోజులు బతుకమ్మ ఆటలు ఆడి, చివరి రోజున సద్దుల బతుకమ్మ పేరుతో గౌరి దేవిని పూజించే సంస్కృతి తెలంగాణ మహిళల్లో దాగి ఉన్న మహాత్యమని, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని సద్దుల బతుకమ్మ అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం తీరొక్క పూలను పెద్ద బతుకమ్మగా పేర్చి అంబరానంటే సంబరాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట వీణవంక, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండల కేంద్రాలు, గ్రామాలతో పాటు పట్టణాలలో ప్రభుత్వ ఆధేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు, అధికార యంత్రాంగం బతుకమ్మ ఆటలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు వైవిధ్యమైన సాంప్రదాయాలకు పుట్టినిల్లని, ఇక్కడ జరుపుకునే బతుకమ్మ పండుగ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఇంటిలో ఆనందంగా జరుపుకునే ఆనావాయితీ. పిల్లలు, మొదలుకుని, పెద్దల వరకు బతుకమ్మ ఆటల వద్ద మైదానాలు, ఆలయాలు, చెరువు గట్లు వాగులు, అడే ప్రదేశాలలో ఆప్తులంత కలుసుకుని, అంబరాన్నంటే సంబరాలతో సంతోషాన్ని పంచుకునే పవిత్ర పండుగ అని, ఈ బతుకమ్మ, దసరా పండుగలు నియోజకవర్గ ప్రజల జీవితాలలో మరిన్ని వెలుగులు నింపాలని ప్రతి ఒక్కరు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ప్రణవ్ కోరుతూ, మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



## జగమెరిగిన ఆవదూత దత్తయ్య అస్తమయం.. పలువురి సంతాపం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో జగమెరిగిన బ్రాహ్మణుడు, అవదానుల దత్తయ్య ఆదివారం నాడు మృతి చెందడంతో హుజురాబాద్ పట్టణంతో పాటు జిల్లాకు సుపరిచితులైన దత్తయ్య లేడన్న విషయం వేలాది కుటుంబాలను పండుగ పూట విషాదంలో నింపింది. హుజురాబాద్ పట్టణానికి చెందిన అవదానుల దత్తయ్య (92) మృతి చెందాడన్న వార్తతో పట్టణంలోని వ్యాపార వాణిజ్య వర్గాలు, కార్మికులు, కర్షకులు, ఆయన తెలిసిన వారు ఆయన ఇంటికి చేరుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హుజురాబాద్ ప్రాంతంలో మూడోతరం పిల్లలకు వివాహాద కార్యకమాలు జరిపించిన దత్తయ్య ప్రముఖ ఆంజనేయస్వామి ఆలయానికి మొదటి నుండి ప్రధాన పూజరిగా ఉంటూ, ఎక్కడ ప్రభుత్వ పరంగా, శంకుస్థాపనలు, ప్రారంబోత్స వ కార్యక్రామలు, ముఖ్యమంత్రులు, మంత్రులు



వచ్చే కార్యక్రమాలలో దత్తయ్య ప్రధాన భూమిక పోషించేవారు. సింగాపూర్ గ్రామానికి చెందిన సింగాపూర్ రాజేశ్వర్ రావు కుటుంబానికి అత్యంత ఆప్తుడు దత్తయ్య. ఆయన మృతి చెందాడన్న వార్తతో కరీంనగర్ జిల్లాలోని అనేక మంది ఆయన ఇంటికి చేరుకుని నివాళులు అర్పిస్తున్నారు. దత్తయ్య మృతి పట్ల హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు వడ్లూరి విజయ్‌కుమార్, గందె రాధిక శ్రీనివాస్‌లు వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దత్తయ్య మృతితో హుజురాబాద్ పట్టణం శోక సముద్రంలో మునిగిపోయింది.

## దసరా పండగ.. ప్రజలు పల్లెబాట.. ఆర్టీసీ బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు కిటకిట..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో ఇంటిల్లిపాదిగా అంబరాన్నంటే సంబరాలతో జరుపుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నగరం మొదలుకుని, రాష్ట్రంలోని నలుమూలాల నుండి ఇతర రాష్ట్రాల నుండి పట్టణాల నుండి పల్లెలకు చేరుకుంటున్నారు. సోమవారమే సద్దుల బతుకమ్మ బతుకమ్మ కావడంతో ఆడపడుచులు ఆదివారం రాత్రి వరకే పుట్టిళ్లకు చేరుకున్నారు. ఒక్కసారిగా జీవానోపాది కోసం బయటి ప్రాంతాల నుండి ఎక్కడిక్కడ ప్రజలు సొంతూళ్లకు ప్రయాణం అవుతుండడంతో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాలు, రైల్వేస్టేషన్లు జనంతో కిటకిటాలాడుతున్నారు. దీనికితోడు మధ్య తరగతి, సంపన్న కుంటుంబం వారికి కార్లు ఉండడంతో పల్లెల నుండి పట్టణాల దాక, తారు రోడ్లు ఫోర్ వీలర్ వాహనాలతో రోడ్లు గజిబిజిగా సందడిగా మారిపోయాయి. దీని మహాత్యం గ్రామాలలో, పుట్టి పెరిగిన వారికి చిన్ననాటి స్నేహితులు, చదువుకున్న పాఠశాలలు బతుకమ్మ ఆటలు ఆడిన దేవాలయాలు, చెరువుగట్ల వద్దకు రావడం ఎన్నో రోజుల తర్వాత ఆప్తులందరిని కలుసుకోవడానికి ఆరాటంగా ఊర్లు చేరుకుంటున్నారు. పుట్టిళ్లలో కుటుంబ సభ్యులందరిని కలుసుకోవడం ఒకచోట భోజనం చేయడం ఆప్యాయతగా మంచి చెడులు మాట్లాడుకోవడం అనావాయితీ. కొత్తగా పెళ్లిళ్లు అయిన అల్లుళ్లతో పాటు ఏళ్ల క్రితం పెళ్లిళ్లు చేసుకున్న కూతురు, అల్లుళ్లు పుట్టిళ్లకు చేరుతుండడంతో పల్లెలు, పట్టణాలు జనసముహాలతో సందడి సందడిగా మారిపోయింది. దసరా పండుగ ఆక్టోబర్ మరో మూడు రోజులు ఉండడంతో ఇంక వచ్చేవారు కోకోల్లలుగా ఉన్నారు. ఈ రాకపోకల సందడి ఇంచుమించు ఆక్టోబర్ 20వతారీఖు వరకు ఉంటుందని ప్రజలు బాహటంగా చెబుతున్నారు. మరో 23రోజుల్లో ఆక్టోబర్ 20వ తేదిన దీపావళి పర్వదినం ఉండడంతో, నోములు, వ్రతాలు చేసుకునేవారు ఈ 15రోజుల పాటు రాకపోకలతో ప్రయాణ ప్రాంగణాలు కిక్కిరిసిపోతున్నాయి. దసరా కానుకగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఇప్పటికే రాష్ట్ర నలుమూలాల గత వారం రోజుల నుండి 7వేల పైచిలుకు బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. అయినప్పటికి హైద్రాబాద్‌లోని జెబిఎస్, సిబిఎస్, ఉప్పల్ రింగ్‌రోడ్, మియాపూర్, ఎల్బినగర్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల నుండి ప్రజలు కరీంనగర్, వరంగల్, మంచిర్యాల్ లాంటి ప్రాంతాలకు రావడానికి బస్సులలో సీట్లు లేక నానా అవస్థలు పడుతున్నట్లు పలువురు ప్రభాతవార్త దృష్టికి తీసుకువచ్చారు. సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లోని ఖాజీపేట-బలార్షా, ఖాజీపేట-విజయవాడ, సికింద్రాబాద్-ఆదిలాబాద్, సికింద్రాబాద్-నిజాంబాద్ రైల్వేస్టేషన్‌లలో ప్రయాణికుల రద్దీతో ఫ్లాట్‌ఫారంలలో కిటకిటలాడుతుంది. ప్రభుత్వం మరిన్ని ఆర్టీసీ స్పెషల్ బస్సులు, రైల్వేశాఖ మరిన్ని స్పెషల్ రైళ్ల వేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## వెంకటేశ్వర ఆలయంలో మహా అన్నదానం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నటువంటి దుర్గమాత నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ పాడి శిరీష - ఉదయ్ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, దీనిలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

## సద్దుల బతుకమ్మ ఆటలకు ముస్తాబైన.. గ్రామాలు, పట్టణాలు..

### ఎక్కడ చూసిన అధికారుల ఏర్పాట్ల కోలాహాలం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆడపడుచుల పవిత్ర సద్దుల బతుకమ్మ పండుగకు శాస్త్ర ప్రకారంగా సద్దుల బతుకమ్మ ఈనెల 29వ తేదిన ఆటలు ఆడాలని 30వ తేది అష్టమి అవుతున్న దృష్ట్యా గౌరిదేవిని అష్టమి నాడు ఇంటి నుండి సాగనంపరాదని వేద పండితులు చేసిన ప్రమాణికం మేరకు సద్దుల బతుకమ్మ వేడుకలు నేడు ఘనంగా జరుగుతుండడంతో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట,



కమలాపూర్ మండలాల పరిధిలోని గ్రామాలలో, మున్సిపాలిటీలు జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాలలో గత వారం రోజులుగా గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అదికారులు, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ల ఆధ్వర్యంలో, వారి సిబ్బంది బతుకమ్మ ఆటలు ఆడుకోవడం కోసం నియోజకవర్గంలో చెరువుగట్లు, పాఠశాల మైదానాలు, దేవాలయాల ప్రాంగణాలు, వాగుల అంచున ఉన్న మైదాన ప్రాంతం చెరువులు, కుంటల కట్టలపైన ఆనావాయితీగా ఆడే అనేక ప్రదేశాలలో భూమిని చదును చేసి, విద్యుత్ దీపాల అలంకరణలు చేసారు. ఆటలకు వెళ్లే దారులలో బొందలు, గుంటలు లేకుండా మొరం పోసి, రహదారులను చదునుచేసారు. గ్రామాలలో పట్టణాలలో బతుకమ్మ ఆటలు ఆడే ప్రదేశాలలో ఫ్లడ్ లైట్లు, రంగు రంగుల విద్యుత్ దీపాల వెలుగులతో ఆలంకరించారు. బతుకమ్మలు నిమజ్జనం చేసే ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్యలు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల నూతన టియుడబ్ల్యూజె (ఐజెయు) ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఆదివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పుష్ప గుచ్చం అందజేసి కలిశారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ కార్యవర్గాన్ని ఆయన శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మండలంలో పలు అభివృద్ధి పనుల పై చర్చించారు.

## దుర్గమాతకు కానుకగా విరాళం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో తొలిసారిగా దుర్గామాతను ప్రతిష్టించగా, నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కమిటి చైర్మన్ కర్ర హరీన్ రెడ్డి దుర్గామాత కమిటి సభ్యులకు ఐదు వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాత ఉత్సవ కమిటి సభ్యులు మాట్లాడుతూ హరీన్ రెడ్డి కుటుంబ సభ్యులకు మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు.



# మతాలను ప్రోత్సహిస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్న పాలకులు

సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి

జూపాక శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త:



పాలకులు మతాలను ప్రోత్సహిస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలో కుల నిర్మూలన వ్యతిరేక సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుల అణచివేతతోపాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. ప్రజలు జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, పెరియర్ రామస్వామి, చిట్యాల ఐలమ్మలను స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు, మతోన్మాదానికి, పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమున్నచోట పోటీ చేసేందుకు పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు గాను స్థానిక సంస్థల ఎన్నికలను ఉపయోగించుకోవాలని, పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతర్గాం మండలంలో మెజార్టీ స్థానాలలో పోటీ చేసి గెలుపు దిశగా ఉండే విధంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి ్మ, మార్త రాములు, కలువల రాయమల్లు, చిలుక రాజు, అరుణోదయ ఓదెలు, నాని, రాజయ్య, సారంగపాణి తదితరులున్నారు.

# శరన్నవరాత్రుల ఉత్సవాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని జగదాంబ సెంటర్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందువులకు అంత్యంత ముఖ్యమైన పండుగల్లో విజయ దశమి ఒకటి దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు దక్షిణాయానంలో వచ్చే ఈ పండుగ వెనుక ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి మండల పార్టీ కన్వీ నర్ డాక్టర్ కె సతీష్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ ఏఎంసి మాజీ డైరెక్టర్లు బోడకుంట నరేష్, బుద్దే కుమార్ ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్లు చింతం వెంకటస్వామి,మొగిలి, రాచర్ల కుమార్, మాజీ ఉప సర్పంచ్ కుమార్ రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ బోడకుంట మహేందర్ బుద్దె రామస్వామి, బుద్దె రవి, అప్పని స్వామి ఘటికే రాయ మల్లు,శ్యామ్,శ్రవణ్, మల్లయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే విజన్న

ప్రభాతవార్త ఎలిగేడు:



గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారుఅర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లుఆదివారం మండలం దూళిగడ్డ ముప్పిడి తోట లోకపేట రాములపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థా పనలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనంతరం ఇంది రమ్మ ఇళ్లకు ముగ్గులు పోశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట మాట్లాడుతూ నిరుపేదలకు గృహ నిర్మాణాలు చేయడానికి కాంగ్రెస్ ప్రభు త్వం మహత్తర పథకం తెచ్చింది అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు నిర్మాణాన్ని 22 లక్షలతో నిర్మించనున్న డబ్బులు రోడ్డుకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో భాస్కరరావు తాసిల్దార్ యాకన్న నాయకులు వెంకటేశ్వరరావు సంతోష్ రావు రాజేశ్వర్ రెడ్డి వెంకటేశ్వరరావు గౌడ్ రమేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఉత్తరా పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎలిగేడు ఎస్సై మధుకర్

ప్రభాతవార్త ఎలిగేడు:



దసరా పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని దసరా అంటేనే తాగుడు అనే ఉద్దేశంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్పించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు యువత తాగుడుకు బానిసలు కాకుండా ఆదర్శంగా నిలవాలి అన్నారు డీజేలు నిషేధమని, డీజేలు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# నాట్లు వేస్తూ బిజెపి నేతల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఎల్బినగర్ వెళ్లే మార్గంలో సెక్రేడ్ హార్ట్ స్కూల్ ముందు వర్షపు నీరు నిలవడం, రోడ్డు పూర్తిగా విధ్వంసం కావడాన్ని నిరసిస్తూ బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు నిలిచిన నీటిలో నాట్లు వేసి మొక్కలు నాటి ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, సేవా అభియాన్ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులకు విధ్వంసం మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని విమర్శించారు. విద్యార్థులకు, ప్రజలు ఇబ్బందులు పడకుండా రోడ్డు నిర్మాణం చేపట్టి నీరు నిల్వ కాకుండా చూడాలని డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి ్మ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, తిలక్ నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రంజిత్, అందే రాజ్ కుమార్, మెరుగు శ్రీనివాస్, రాకేష్, మామిడి రమేష్, పల్లె వంశీ, చెన్నూరి రమేష్, మండల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10వేల ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:




సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన గర్భసంచి క్యాన్సర్ బాధితురాలు సుగుణ చికిత్స కోసం గోదావరిఖనికి చెందిన నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మన వంద రూపాయలు సమాజం కోసం గ్రూపు నుంచి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీడ సభ్యులు ఎండి.రఫీ, స్వర్ణలత, రావుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



# దుర్గమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



దుర్గమ్మ తల్లి దీవెనలు ప్రజలందరి పై ఉండాలని గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ అన్నారు. మండలంలోని నారాయణరావు పల్లి, సాంబయ్యపల్లి, కోదురు పాక, నీరుకుల్ల గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా కొలువైన శ్రీ దుర్గామాత మండ పాలను పడాల అజయ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. దేవి నవరాత్రులు ఆధ్యాత్మిక శక్తిని, ఐక్యతను, స్ఫూర్తిని నింపుతాయన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1లో 76వ ర్యాంక్ సాధించిన పి.భూషిత్‌రెడ్డికి ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గ్రూప్ 1లో పి.భాస్కర్ రెడ్డి కుమారుడు పి.భూషిత్ రెడ్డి 76వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా జమాత్‌ఎఇస్లామీ హింద్ పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో భూషిత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. జమాత్‌ఎఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హై జావీద్, టౌన్ అధ్యక్షుడు ఎం.ఎ.మొయిాద్ ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. 76వ ర్యాంక్‌తో ఆర్టీఓగా ఆయనకు పదవీ పొందడం పట్ల అభినందనలు తెలిపారు. ఆయన కృషి, పట్టుదల, అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ ర్యాంక్ సాధన కుటుంబానికే కాకుండా మొత్తం జిల్లాకూ గర్వకారణమని, ఆయన విజయం నిజాయితీతో కృషి చేయాలనుకునే యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇన్‌కమ్ టాక్స్ శాఖలో ఉద్యోగం ఉన్నప్పటికీ, భూషిత్ రెడ్డి మరింత కృషి చేసి ఉన్నత లక్ష్యం సాధించడానికి ముందుకు సాగారని, ఆయన పట్టుదల, కష్టపడి పని చేయడం ఈ గొప్ప విజయాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, సయ్యద్ మతీన్ ఉద్దీన్, మొహమ్మద్ అరిఫ్ ఉద్దీన్, ఎం.ఎ.కలీం, షేక్ అహ్మద్, మొహమ్మద్ తాజుద్దీన్ తదితరులున్నారు.

# ప్లేడేలు బంద్ చేయడం సరికాదు

ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం లేని వర్షం పేరిట కార్మికుల ప్లేడేలు బంద్ చేయడం సరికాదని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సింగరేణి యాజమాన్యం చర్యతో కార్మి కుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుందని అన్నారు. ఎన్1 పేరుతో ఒక ప్లేడే, వర్షం పేరున మరో ప్లేడే బంద్ చేయడాన్ని తప్పుబట్టారు. ఒకే రోజున రెండు పిహెచ్‌డిలు రావడంతో మరో మాస్టర్ నష్టం జరుగుతుందన్నారు.ఎండలో, చలిలో, వర్షంలోనూ పనిచేసిన కార్మికులకు పట్ల యాజమ్యాం కరుణ చూపడం లేదన్నారు. పిహెచ్‌డి తేదీని మార్చాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# ఆస్ట్రేలియాలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



**గంగాధర,ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ బతుకమ్మ పండుగను ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో తెలుగు ప్రవాసితులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.ప్రాంతీయ వలసవాదులు, ఇతర ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంప్రదాయాల పట్ల ప్రేమను చాటారు. మహిళలు రంగురంగుల చీరెలతో, పూలతో అలంకరించిన బతుకమ్మలతో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఆస్ట్రేలియాలో తెలంగాణ సంస్కృతి పరిమళించిన మధుర స్మృతిగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,"విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ మన సంస్కృతి, సంప్రదాయాలను మరవకుండా ఈ స్థాయిలో జరుపుకోవడం గర్వకారణం. బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం తెలంగాణకు గౌరవంగా నిలుస్తోంది," అని పేర్కొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగలకు పెద్దపీట వేస్తోందని, బతుకమ్మ వంటి పండుగల నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నదన్నారు.తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ"తెలంగాణ అనేది ప్రాచీన సంస్కృతికి కేంద్ర బిందువుగా నిలిచింది. అలాంటి ప్రాంతం నుంచి ఉద్భవించిన బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుర్తింపు అభిమానం కలిగించే విషయం," అన్నారు. ఈ వేడుకలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. ఈ సంబరాల్లో అధ్యక్షుడు నరేందర్ కుమార్ చొల్లూరి, ఉపాధ్యక్షుడు మాధవ రెడ్డి గుర్రం, కార్యదర్శి దయాకర్ బచ్చు, సభ్యులు ఉమేశ్ వంగపల్లి, సంతోష్ రావు ఏకే, విజయ నల్ల, శ్రీకళా రూపిరెడ్డి, ప్రియాంక కర్క, విజయ్ కోరబోయిన, ప్రేమలత వాసాల, విరించి రెడ్డి ఎక్కంటి, హరిత తన్నీరు తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిప్రాయం మేరకే అభ్యర్థుల ఎంపిక

**సెలెక్ట్, ఎలెక్ట్ పద్ధతిలో అభ్యర్థులను ఎంపిక చేసే ఆలోచన**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినూత్న కార్యక్రమం**



**చొప్పదండి ప్రభాతవార్త,** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉండి రిజర్వేషన్లను ఖరారు చేయడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అభ్యర్థుల ఎంపికలో వినూత్న ఒరవడికి శ్రీకారం చుడు తున్నట్లు సమాచారం జడ్పిటిసి ఎంపిటిసిల రిజర్వేషన్లపై స్పష్టత రావడంతో పాటు రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయడంతో అభ్యర్థుల ఎంపికలో కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆలోచనలో చొప్పదండిశాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఉన్నట్లు తెలుస్తుంది అభ్యర్థుల ఎంపిక అనగానే ఎమ్మెల్యేకు దగ్గరగా ఉన్నవారిని కాస్త అర్ద బలం అంగ బలంఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ నాయకుల ఎక్కువమంది ఉంటారు కానీ కార్యకర్తలను పట్టించుకోకుండా ఉండేటువంటి నాయకులే ఎక్కువ సంఖ్యలో ఉంటారని చెప్పగా తప్పదు కానీ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాత్రం మొదటి నుండి నూతన ఒరవడిని సృష్టిస్తూ చొప్పదండి నియోజకవర్గం లో పేరు ప్రఖ్యాతలను గడిస్తున్నారు అవినీతికి దూరంగా ఉంటూ మంచి గుర్తింపును తెచ్చుకుంటున్నారు ఈ నేపథ్యంలో జెడ్పిటిసి ఎంపిటిసిల టికెట్ల ఖరారులో కార్యకర్తల అభిప్రాయాల మేరకే సెలక్టు, ఎలెక్ట్ పద్ధతిని ఎంచుకొని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్న ఎమ్మెల్యే ఈనెల 29న తెలంగాణకు వస్తున్నారు రావడంతోనే అభ్యర్థుల ఎంపికపై కార్యకర్తలతో నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారని తెలుస్తోంది పనిచేసే వాళ్లకే గుర్తింపు ఉంటుందని తెలుస్తుంది చొప్పదండి నియోజకవర్గం లోని చొప్పదండి రామడుగు గంగాధర బోయినపల్లి కొడిమ్యాల మల్యాల మండలాల జడ్పిటిసి ఎంపీపీ స్థానాలతో పాటు మెజారిటీ ఎంపీటీసీ స్థానాలను సంపాదించుకోవాలని ఆలోచనతో పావులు కలుపుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తుంది కానీ అభ్యర్థులు ఎంపికలో కార్యకర్తలకే మొదటి స్థానాన్ని కేటాయించడం పట్ల పార్టీ నాయకులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు అని చెప్పక తప్పదు

# రిజర్వేషన్ల పై తీవ్ర ఉత్కంఠ

**ప్రకటించిన రిజర్వేషన్లు ఉంటాయా... లేక మారుతాయి....!!!!**

**హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో అని సందేహాలు !!!**

**రిజర్వేషన్లను మార్చాలని ప్రభుత్వాన్ని కోరిన అధికార పార్టీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం !!!!**

**ఆశావాహుల్లో గందరగోళ పరిస్థితి**

**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల తో అభ్యర్థులు తీవ్ర ఉత్కంఠ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు బీసీ రిజర్వేషన్లను 42 శాతం చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసి రిజర్వేషన్లను ప్రకటించిన విషయం తెలిసిందే ఇదిలా ఉండగా మాధవరెడ్డి దానిని సవాల్ చేస్తూ హైకోర్టుకు వెళ్లిన సంగతి తెలిసిందే ఈ నేపథ్యంలో ప్రకటించిన రిజర్వేషన్లు ఉంటాయా ఉండవా అనే సందేహాలు ఆశావాహుల్లో రాజకీయ నాయకులలో కనిపిస్తున్నాయి ఇప్పటికే కరీంనగర్ జగిత్యాల్ జిల్లాలలో ప్రకటించిన రిజర్వేషన్లను మార్చాలని చెప్పండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి కార్యాలయానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి ప్రభుత్వ ముఖ్య కార్యనిర్వాహణాధికారికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే చొప్పదండి నియోజకవర్గం కు మూడు జిల్లాలతో అనుబంధం ఉంటుంది చొప్పదండి నియోజకవర్గం లోని బోయిన్పల్లి మండలం సిరిసిల్ల జిల్లా పరిధిలో ఉండగా కొడిమ్యాల మల్యాల మండలాలు జగిత్యాల జిల్లా పరిధిలో ఉన్నాయి చొప్పదండి రామడుగు గంగాధర మండలాలు కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్నాయి ప్రధానంగా పార్టీ కోసం కష్టపడిన అభ్యర్థుల కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తగిన గుర్తింపును ఇవ్వాలని సంకల్పంతోనే ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లపై అసహనాన్ని వ్యక్తం చేసినట్లు విశ్వాసనీయ సమాచారం బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్లో ఉండగా జీవోతో ఏ విధంగా రిజర్వేషన్లను ఖరారు చేస్తున్నారని హైకోర్టు పేర్కొన్న విషయం విధితమే వీధిలో ఉండగా రాష్ట్రంలోని 33 జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ రిజర్వేషన్ ప్రక్రియపై ప్రభుత్వం రాజపత్రాన్ని సైతం విడుదల చేసింది దీనితో రాజకీయ వర్గాలలో సందిగ్ధత నెలకొంది అక్టోబర్ 8న హైకోర్టు బిసిరిజర్వేషన్ల పై విచారణ నేపథ్యంలో అభ్యర్థులు తీవ్ర ఉత్కంఠ పరిస్థితిని ఎదుర్కోక తప్పదు 50 శాతం నుంచి రిజర్వేషన్లు ఉండరాదని రాజ్యాంగ నిబంధనను బట్టి చూస్తే మాత్రం మార్పులు చేర్పులు కలిగే అవకాశం లేకపోలేదని కొందరు రాజకీయ విశ్లేషకులు మేధావులు భావిస్తున్నారు ఏది ఏమైనా చొప్పదండి నియోజకవర్గం లో ఆశావాహులు మాత్రం తీవ్ర ఉత్కంఠ పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పక తప్పదు

# మహిళలకు కోలల పంపిణీ



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని రేవెల్లి గ్రామంలోని పలువురు మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా కోలాలను పంపిణీ చేశారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నల్లల అఖిల్ ఆధ్వర్యంలో కోలాలను పంపిణీ చేశారు మహిళలు బతుకమ్మ పండుగను సుఖ సంతోషాలతో ఆటపాటలతో జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సిప గుగ్గిళ్ళ భాగ్య మునిగాల ఉమా గ్యాజంగిరామ పలువురు మహిళా సంఘం నాయకులు సభ్యులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన భక్తులు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని అమ్మవారికి పట్టు వస్త్రాలను భక్తులు సమర్పించి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు దేవి ,శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు సరస్వతి రూపం లో దర్శనం ఇవ్వడంతో చొప్పదండి. పట్టణానికి చెందిన గుర్రం స్వరూప మల్లారెడ్డి , గుర్రం జయప్రద మల్లారెడ్డి, గుర్రం కవిత జగన్నాథరెడ్డి, గుర్రం విజయ చంద్రారెడ్డి, గుర్రం పద్మ శ్రీనివాసరెడ్డి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలను ఒడిబియాన్ని అలంకరణ వస్తువులను అందజేసి భక్తులు చాటుకున్నారు ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవ్య కుమారులకు వాటిని అందజేశారు ఈ సందర్భంగా ఆ దంపతులకు ఆశీర్వచనాలను అందజేశారు

## దేవి మండపంలో అన్నప్రసాద వితరణ

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని మాత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో చోప్పదండి బ్రాహ్మణ అర్చాక పురోహిత సంఘం అధ్యక్షుడు శ్రీమాన్ సింహాచలం తులసి ప్రభాకరచార్యులు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అమ్మవారి నవరాత్రి పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు అన్నదాన కార్యక్రమానికి వేలాది మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఏస్వజేసి డైరేక్టర్ సింహాచలం హరికృష్ణ కోబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబాయ్య...కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య మందఅంజయ్య ముద్దం తిరుపతి మాత యూత్ సభ్యులు బట్టు నవీన్ బోడిగే యుగందర్ బొడిగే రేనా బరిబద్దల మన్ మేహన్ కడారిసాయి మంద శ్రీరాం తదితరులు పాల్గొన్నారు

## దుర్గమ్మ గుడిలో అన్నప్రసాద వితరణ

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని దుర్గమ్మ గుడిలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు ఈ మేరకు దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మాల ధరించిన భక్తులకు దుర్గమ్మ గుడిలో కూసుకుంట్ల అరుణ శంభు లింగారెడ్డి దంపతులు అన్న ప్రసాదఅన్న వితరణ చేశారు ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణంలో శ్రీ హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు మండలంలోని అమ్మవారి దీక్షపరులు పాల్గొని పారవశ్యం పొందారు దంపతులకు అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలని దుర్గమ్మ గుడి ఆల్ కమిటీ సభ్యులు కాంక్షి ంచారు

# కుటుంబ విలువల పరిరక్షణకు హిందువులు నడుం బిగించాలి



ప్రభాతవార్త కొనరావుపేట:

కుటుంబ విలువల పరిరక్షణకు ప్రతి హిందువు నడుము బిగించాలనీ ఎలిగేటి వంశీ కృష్ణ జీ అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మర్తనపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక కోలనూర్ కళ్యాణ మండపం లో విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణానికి, దేశ నిర్మాణానికి కుటుంబమే ఆధారమని ఆయన వివరించారు. ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సహ శారీరక్ ప్రముఖ్ బొల్లు. మల్లేశం జీ, ఉపమండల ప్రముఖ్ ఎనగంటి. ప్రశాంత్ జీ మరియు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## గ్రూప్ 2లో చందుర్తి వాసి ప్రతిభ

చందుర్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో చందుర్తి మండల కేంద్రానికి చెందిన రాజూరి శ్రీవాణి రాష్ట్ర స్థాయిలో 672 ర్యాంకు సాధించి జిల్లా సహకార కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్టర్‌గా ఉద్యోగం సాధించింది. శ్రీవాణి తల్లి దండ్రులు రాజూరి వెంకటేశం దేవేంద్రలు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ శ్రీవాణిని చదివించారు. శ్రీవాణి పదవతరగతి వరకు చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో చదివారు. ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చందుర్తి డిగ్రీ తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ డిగ్రీ కళాశాల వేముల వాడలో విద్యను అభ్యసించారు. ప్రభుత్వ విద్యాసంస్థలో చదివి గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన శ్రీవాణిని మండల ప్రజలు అభినందించారు.

## విన్నూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్ తనయుడు

### - శాలువాలను గౌన్లుగా కుట్టించి చిన్నారులకు పంపిణీ

వేములవాడ, ప్రభా3తవార్త:



విన్నూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వివిధ సందర్భాల్లో వచ్చిన శాలువాలను హానర్ టూ హ్యూమానిటీ పేరుతో చిన్న పిల్లలకు గౌన్లుగా కుట్టించారు. వేములవాడ పట్టణంలోని పలు కాలనీల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం వారిని చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి వచ్చిన శాలువాలను నేడు గౌన్లుగా మలిచి, వాటిని పంపిణీ చేయడం జరిగిందని, తన కుమారుడు ఆది కార్తీక్‌కు వచ్చిన ఆలోచన హానర్ టూ హ్యూమానిటీ పేరుతో గౌన్లుగా కుట్టించి పంపినీ చేస్తున్నామని, వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆది కార్తీక్‌ను అభినందించారు. గౌరవార్థం వచ్చిన శాలువాలను సేవా భావంతో గౌన్లుగా మలిచి పంపిణీ చేస్తున్నామని, రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమంలో ముందుకు పోవాలని, ఈ ఆలోచన తీసుకొని మరికొంత మంది ముందుకు పోతున్నారని అన్నారు. శాలువాలు ఉపయోగంలోకి రావడం పట్ల తృప్తి కలుగుతుందన్నారు.

## ఘనంగా దుర్గామాత బోనాలు
### ఆకట్టుకున్న ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన

చందుర్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత కు ఆదివారం బోనాల పండుగ నిర్వహించి దుర్గామాతకు బోనాలను సమర్పించారు, ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత ఆదివారం మహా చండీ అలంకరణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు, డప్పు చప్పుల మధ్య బోనాలలను గ్రామంలో ప్రధాన వీధిలో ఊరేగించారు, అలాగే అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు, బోనాల జాతరతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. దుర్గ భవాని భక్తులు మ్యాకల రాజు, నాగరాజు, మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి కాశీనాథం, పందిరి శ్రీనివాస్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, వేణు తో పాటు పెద్ద ఎత్తిన మహిళలు బోనాల వేడుకల్లో పాల్గొన్నారు.

## రాజన్న అన్నదాన ట్రస్ట్‌కు రూ.86,620 విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అన్నదాన ట్రస్ట్‌కు హైదరాబాద్ హిమాయత్ నగర్‌కు చెందిన కొమురవెల్లి అశోక్ అనిత దంపతులు విరాళం అందజేశారు. రాజన్న అన్నదాన ట్రస్ట్‌కు విరాళంగా రూ. 86వేల 620 రూపాయలను వారు విరాళంగా పర్యవేక్షకులు గౌరిభట్ల శ్రీనివాస్ శర్మకు ఆదివారం అందజేయగా, ఆయన రశీదును వారికి అందించారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి పరామర్శ

చందుర్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి మాతృమూర్తి మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో నర్సింగపూర్ గ్రామంలో మృతి చెందగా చింతపంటి రామస్వామి ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మనోహర్ రెడ్డి వెంట మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య. నాయకులు అంజిబాబు. బైరగోని రమేష్. బద్దం బాపురెడ్డి, బద్దం అనంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి , గుడిసె దేవరాజు తదితరులు ఉన్నారు,

## దుర్గామాత సన్నిధిలో ప్రభుత్వ విప్ ఆది

ప్రభాతవార్త కొనరావుపేట:

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన దుర్గామాత సన్నిధిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో దుర్గామాత మండపం ప్రత్యేకతను సంతరించుకుంది సచివాలయం భవనం గోల్కొండ కిలా లాగ ఏర్పాటు చేసిన మండపంలో దుర్గ మాతను ప్రతిష్ఠించగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య. వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్. ఫాక్స్ చైర్మన్ బండ నరసయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పా షా. డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి అప్పల నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు బో ౹ర రవీందర్, భాస్కర్ రావు కచ్చకాయల బాల్ రెడ్డి నాలుక సత్యం కర్రోళ్ల భాస్కర్, గొట్టే రుక్మిణి, ఉత్సవ కమిటీ సభ్యులు కేసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపు ఓటములను సామాన్యంగా స్వీకరించాలి

ప్రభాతవార్త కొనరావుపేట

క్రీడల్లో గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ క చ్చకాయల ఎల్లయ్య అన్నారు. మండలం లోని సుద్దాల గ్రామంలో దొబ్బల స్వామి స్మారక మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు ఆదివారం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువు , క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కర్రోళ్ల భాస్కర్ మాజీ సర్పంచ్ కచ్చకాయల బాల్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ ఎరవెల్లి విజయ్ బీఆర్ఎస్ నేత కచకాల మహేష్ ప్రజా ప్రతినిధులు రాకేష్ అంజయ్య ఆవురం సురేష్ మాసం జనార్ధన్ మీరు రవి నరేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# మున్నూరు కాపు సామాజిక భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయండి

### మంత్రి శ్రీధర్ బాబును కోరిన మంథని ముకాస నేతలు

**మంథని ప్రభాతవార్త:**

మంథని నియోజకవర్గ కేంద్రం మంథని లో మున్నూరు కాపు సంఘం కార్యకలాపాల నిర్వహణ కోసం, రాబోయే తరాలకు అవసరమైన డిజిటల్ లైబ్రరీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం కోసం కోటి రూపాయల ప్రభుత్వ నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును మున్నూరు కాపు సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి కోరారు. మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలోని నేతలు శనివారం వినతిపత్రం అందించారు. ఈ మేరకు హైదరాబాద్ లో గల హైటెక్ సిటీలోని ఒక హోటల్లో జరిగిన ఓ ప్రయివేట్ కార్యక్రమంలో మంత్రిని కలిసిన మున్నూరు కాపు సంఘం నేతలు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలో గల 10 మండలాల్లో వ్యవసాయం, ఇతర వృత్తులను నమ్ముకొని పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు నాయకులు ఉన్నారని, అదేవిధంగా జనాభా ప్రకారంగా కూడా మంథని నియోజకవర్గం పరిధిలో మున్నూరు కాపులు అధిక సంఖ్యలో ఉన్నా కూడా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు ఇప్పటికీ వెనుకంజలోనే ఉన్నారని అన్నారు. మున్నూరు కాపు కుల సంఘం ఐక్యత కోసం గత కొన్ని ఏండ్లుగా గ్రామగ్రామాన కుల సంఘాలు ఏర్పాటు చేసుకొని ఉన్న మంథని డివిజన్ కేంద్రంలో సంఘం అవసరాల కోసం సమావేశాల నిర్వహణ కోసం శుభ కార్యక్రమాల నిర్వహణ కోసం స్వంత స్థలం కానీ, భవనం కానీ లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉందని మొదటి నుండి కూడా బలహీన వర్గాలపై



అందునా మున్నూరు కాపులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే తమరి హయాంలో మున్నూరు కాపు సంఘం నిర్వహణ కోసం అవసరమైన స్థలాన్ని మంథని డివిజన్ కేంద్రం ఐన మంథని లో కేటాయించి సంఘ భవన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కోటి రూపాయల ప్రభుత్వ నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాల్లో అత్యధిక స్థానాలు కేటాయించి మున్నూరు కాపులకు తగు ప్రాధాన్యత ఇచ్చి రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు మహాసభ కన్వీనర్ హై కోర్టు న్యాయవాది ఇనుముల సతీష్, మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు అయిలి శ్రీనివాస్, సేమంతుల ఓదెలు, మంథని డివిజన్ కు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి రేసులో కనవేన శ్రీనివాస్

**మంథని ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పిటిసి బరిలో మంథని మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్ యాదవ్ ను ఆ పార్టీ బరిలో దింపడానికి సిద్ధమవుతుంది. రచ్చపల్లి గ్రామ సర్పంచ్ గా ఉప సర్పంచ్‌గా సేవలు అందించిన శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా కొనసాగుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కనవేన శ్రీనివాస్ ఆ గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. ముఖ్యంగా సింగరేణి సంస్థ అభివృద్ధిలో భాగంగా రచ్చపల్లి గ్రామాన్ని సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకున్న సమయంలో ఆప్పటి జడ్పీ చైర్మన్ పుట్ట మధు సహకారంతో రచ్చపల్లి గ్రామాన్ని ఆర్అండ్ కాలనీ గా ఏర్పాటు చేయడంలో ఎంతో చొరవ చూపి గ్రామ ప్రజలకు అండగా నిలిచారు. సింగరేణి సంస్థ ద్వారా గ్రామానికి రావలసిన అన్ని రకాల సదుపాయాలు తీసుకు రావటంలో సఫలీ కృతుడయ్యాడు. అదేవిధంగా యాదవ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ యాదవ్ కుల సంఘంలో సైతం తనదైన పాత్ర పోషిస్తూ తలలో నాలుక లాగా అందరికీ ఆప్తుడిగా నిలిచారు. కుల బాంధవులకు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి వాటి పరిష్కారానికి కృషి చేశారు. మంథని మండలంలో యాదవ కులానికి చెందినవారు అధిక శాతం ఉండడంతో జడ్పిటిసి బరిలో శ్రీనివాస్‌ని నిలబెడితే గెలుపు సులభం అవుతుందని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం భావిస్తుంది. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో మంథని మండలం నుండి కనవేన శ్రీనివాస్ యాదవ్ ను బరిలో దింపడానికి ఆ పార్టీ అధిష్టానం పావులు కదుపుతుంది. అధికార పార్టీ అభ్యర్థిని ఢీకొనడానికి కనవేన శ్రీనివాస్ సరైన అభ్యర్థిగా ఆ పార్టీ భావిస్తుంది.

## నేడు గనులపై ఎఐటియుసి ధర్నాలు

### ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో నేడు ధర్నాలు నిర్వహించనున్నట్లు బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ సెలవును అక్టోబర్ 3కు మార్చాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ధర్నా అనంతరం అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి కార్మికుల కోరికను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళి పండుగ సెలవు అక్టోబర్ 3కు మార్చాలని విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. కార్మిక సోదరులు, ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆఫీస్ బేరర్స్, ఫిట్ కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వోపా ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు పురస్కార అవార్డులు

**మంథని ప్రభాతవార్త:**



మంథని గోపాల్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు 2024 25 ఆదివారం ప్రతిభ పురస్కార్ అవార్డులను అందజేశారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో మంథని నియోజకవర్గం స్థాయిలో పదవ తరగతిలోమెరిట్ సాధించిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు. నియోజకవర్గం నుండి 11మంది విద్యార్థులకు ఈ ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో మంథని వోపా అధ్యక్షులు కొమురోజు శ్రీని వాస్ ప్రధాన కార్యదర్శి ములుకల్ల రాజశేఖర్ కోశాధికారి మియపురం సదాశివ్, అధ్యక్షులు తంగళ్ళపల్లి మధుకర్ సలహాదారులు కొండపర్తి దశరతం సభ్యులు బిబ్బర హరిప్రసాద్ గుండోజు భాస్కర్, శ్రీనివాస్ , సతీష్, కొమురోజు. రాజశేఖర్ స్వర్ణకార సంఘం పక్షావంగల తిరుమలేష్, పూసాల బాలాజీ, వడ్లురి. రాఘవ చారి తో పాటు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాల్లో 133వ ర్యాంక్ సాధించిన పెద్దపల్లి వాసి

### రాష్ట్ర సచివాలయం ఎఎస్ఓగా సెలెక్ట్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తుమ్మేటి అశోక్ రెడ్డి కుమారుడు తుమ్మేటి భరత్ రెడ్డి గ్రూప్ 2 ఫలితాల్లో 133వ ర్యాంక్ సాధించాడు. 2016లో గ్రూప్ 2లో ఇంటర్వ్యూకు అటెండ్ అయ్యి 2 మార్కులతో ఉద్యోగం కొల్పోయాడు. ప్రస్తుతం 2022లో వచ్చిన నోటిఫికేషన్‌లో రాష్ట్ర స్థాయిలో 133వ ర్యాంక్ సాధించాడు. దీంతో ఎఎస్ఓ (జిఎడి) పోస్టు రాష్ట్ర సచివాలయంకు సెలెక్ట్ అయ్యాడు. ఆయన భార్య ప్రశాంతి కూడా కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ (ఎసిటిఓ)గా పని చేస్తున్నారు.

## 5న అలాయ్ బలాయ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సామాజిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 5న గోదావరిఖని సిరి ఫంక్షన్ హాల్‌లో అలాయ్.. బలాయ్..కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వేదిక కన్వీనర్ క్యాతం వెంకట రమణ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 5న నిర్వహించనున్న ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బండారి రాయమల్లు, బొంకూరి మధు, రెడ్డి భాస్కర్, మెండే లింగయ్య యాదవ్, దుబాసి బొందయ్య, రాంటెంకి శ్రీనివాస్, బూడిద మహేందర్, అరెకటిక రాము, మధునయ్య, శ్రీనివాస్, వీరేశం తదితరులున్నారు.

మంథని వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



రామయ్యపల్లి గ్రామానికి చెందిన శ్రీ సరస్వతి విద్యా మందిర్ 2008-09 పూర్వ విద్యార్థులు ఆదివారం మంథని లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పినటువంటి గురువులను వారు ఆత్మీయంగా సన్మానం చేశారు. చాలా కాలం తర్వాత స్నేహితులంతా ఒకచోట కలవడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరడానికి గురువులే కారణమని, తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు పునర్జన్మనిచ్చారని, వారిని మర్చిపోకూడదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పూర్వ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందు పరిషత్ భజరంగ్ దళ్ ఆయుధపూజ

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం గాంధిచౌక్ లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం అందరికి ఉండాలని ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని కోరారు. భజరంగ్ దళ్ మంథని ప్రఖండ అద్యక్షులు నరేడ్ల రాజేష్ మాట్లాడుతూ హిందూ యువకులంతా ఒక్కటిగా ఉండాలని, హిందూ ధర్మం పైన జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి ఆయుధ పూజ ద్వారా శక్తి ఉపాసన చేసి ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. భజరంగ్ దళ్ మంథని ఉపాధ్యక్షులు బొగే సందీప్ మాట్లాడుతూ హిందూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మనలో మనం కులాల,వర్గాల, రాజకీయాలకు అతీతంగా ఉంటూ గొడవలు పడకుండా ఉండాలని. హిందూ యువతను సంఘటితం చేయడమే లక్ష్యంగా ఈ దుర్గా నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని యువత ఈ ఉత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సహ కార్యదర్శి నామిని నాగేష్, విశ్వహిందూపరిషత్ ఉపాధ్యక్షులు రావుల సతీష్, కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, సత్సంగం ప్రముఖ్ రాజమోళి గౌడ్ , ప్రచారప్రముఖ్ తూర్పాటి రాము, మాచిడి శ్రీధర్, కందునూరి ఈశ్వర్ అధిక సంఖ్యలో భక్తులు , భవాని స్వాములు, భవాని మాతలు పాల్గొన్నారు.

## క్రీడలలో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**ఓదెల, ప్రభాతవార్త:**

మల్లికార్జున యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓదెల సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడనున్నాయి. ఈ పోటీల్లో ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాలకు చెందిన యువకులు పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు వాలీబాల్, కబడ్డీ, 400 మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్, షటిల్, చెస్ వంటి క్రీడా పోటీలు జరుగనున్నాయని జిల్లా యువజన అధికారి ఎం. వెంకట రాంబాబు తెలిపారు. నిర్వాహకులు మహేష్ మాట్లాడుతూ 15 నుండి 29 ఏళ్ల వయస్సు గల యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని చెప్పారు. పాల్గొన దలచిన క్రీడాకారులు సెప్టెంబర్ 29 సాయంత్రం 5 గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు7993604489, 8374947501 నంబర్లను సంప్రదించవచ్చు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే వారి పతనం తప్పదు

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే తొలగించాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 42 శాతం బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్న వారిని చరిత్ర క్షమించదని బీసీలంతా కలిసి వారి భరతం పడతామనిజాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ప్రచార కార్యదర్శి ఒరగంటి భార్గవరామ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలు 10 శాతం రిజర్వేషన్లు పొందుతున్నప్పుడు 60 శాతం ఉన్న బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే తప్పేంటని అలాంటి రిజర్వేషన్లను అగ్రవర్ణాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ఆపాలనే దురుద్దేశంతో కొన్ని రాజకీయ పార్టీల నాయకులు హైకోర్టులో పిటీషన్ వేసి బీసీల యొక్క హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ప్రవేశపెట్టినప్పుడు బీసీ సంఘాలు వ్యతిరేకించలేదని అలాంటప్పుడు బీసీలకు రిజర్వేషన్ ఇస్తే మీరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆలోచించుకోవాలన్నారు. అగ్రవర్ణ పేదల



కోసం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ పథకం వల్ల ధనిక వర్గాలు లబ్ది పొందుతున్నారు తప్ప అగ్రవర్ణ పేదలకు లబ్ది జరగడం లేదని అలాంటి రిజర్వేషన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల కోసం అగ్రవర్ణాలు అడ్డుపడితే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తొలగించాలని బీసీ సంఘాల నాయకులు ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గొల్లపల్లి మండల అధ్యక్షులు బంగురుపు తిరుపతి, జిల్లా కార్యదర్శి కాళ్ళ రాజయ్య, ఎలివేణి గంగయ్య , నాగపురి మహేష్ ,ఒరగంటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకి పాలాభిషేకం

బుగ్గారం ప్రభాతవార్త:



మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు ఆదివారం పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ శనివారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రి అడ్లూరి కుమార్ బుగ్గారం ఎక్స్ రోడ్ నుండి బుగ్గారం మండల కేంద్ర వరకు ఉన్న శిథిల వ్యవస్థలో ఉన్న బీటు రోడ్డు ని చూసి తక్షణమే దీనికి మరమ్మతులు చేపించాలని ఆదేశించడంతో అదే రోజు మరమ్మతులు చేశారని, అదేవిధంగా బుగ్గారం ఎక్స్ రోడ్ నుండి సిరికొండ వరకు డబుల్ రోడ్డు తక్షణమే మంజూరు చేపించి పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ,నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, మాజీ సర్పంచులు తాండ్ర సత్యనారాయణరావు, అయిల్నేని సురేందర్ రావు,సంతోష్ రావు, నాయకులు తాడేపు లింగన్న, జంగ శ్రీనివాస్, బండారి మహేష్, మరిపెల్లి రవీందర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, నగునూరి చిన్న రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యదర్శిగా బెత్తపు శ్రీజ లక్ష్మీరాజం నియామకం

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోటకు చెందిన సామాజిక సేవకురాలు బెత్తపు శ్రీజ లక్ష్మీ రాజం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గా, ఉమ్మడి వెల్గటూర్ మండల ఇన్చార్జిగా నియమితులయ్యారు , ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కొమరం భీమ్ ,అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలను చైతన్య పరుస్తూ, బహుజనులను మేల్కొల్పే విధంగా, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సేవ చేసే అవకాశం గా భావిస్తున్నానని ,నన్ను ఆల్ ఇండియా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్య దర్శిగా ఉమ్మడి వెల్గటూర్ మండల ఇన్చార్జిగా నా మీద నమ్మకంతో నియ మించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్ కి, రాష్ట్ర,జిల్లాకార్యవర్గానికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

## దుర్గాదేవి నీ దర్శించుకున్న డాక్టర్ గురువారెడ్డి దంపతులు

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలం లోని కొండాపూర్ గ్రామంలో లెజెండ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక వైద్యులు ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ డి గురువారెడ్డి శిరీష దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు డాక్టర్ గురువారెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు, అనంతరం దంపతులకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, వీరి వెంట పిసిసి కార్యవర్గ సభ్యులు ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ,మాజీ సింగిల్ విండో చైర్మన్ డి రాజి రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ మన్నె జితేందర్ గుమ్మడి లక్ష్మీ నారాయణ పవన్ దేవేందర్ మన్నే సత్తయ్య శ్రీహరి సురేష్ శంక రయ్య లెజెండ్ యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నృసింహాలయాన్ని దర్శించుకున్న కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి

ధర్మపురి,ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని కరీంనగర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి శివకుమార్ ఆదివారం సతి సమేతంగా దర్శించుకున్నారు. న్యాయమూర్తి దేవాలయంలోకి రాగానే ఆల య అర్చకులు,అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి లోనికి ఆహ్వా నించారు. అనంతరం దేవస్థానం అర్చకులు దేవాలయంలోని అన్ని ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్‌లు స్వామి వారి శేష వస్త్రం తో పాటు చిత్రపటాన్ని వారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

గొల్లపల్లి, ప్రభాతవార్త :

సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి పాటు పడతానని గౌడ సంఘం అధ్యక్షులు గుండ గంగాధర్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో ఆదివారం గౌడ సంఘం సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యుల సమక్షం లో నూతన కమిటీ సభ్యుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా గుండ సాయిలు గౌడ్ ప్రధాన కార్యదర్శి కొండ రామచంద్రం గౌడ్,ఉపాధ్యక్షులు మునిగాల శేఖర్ గౌడ్,కోశాధికారి గుండ తిరుపతి గౌడ్, కార్యదర్శి గడ్డం గంగాధర్ గౌడ్, పల్లె నారాయణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా సంఘ సభ్యులకు ఎల్లవేళలా అం దుబాటులో సేవలందిస్తున్నాన్ని సేవలు గుర్తించి మరొక్క సారి అవకాశం కల్పించిన గౌడ సంఘం సభ్యుల కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

ఎండపల్లి, ప్రభాత వార్త:





మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, ఆధ్వర్యంలో ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు నిర్వహించారు, సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు జరిగిన అన్యాయాలపై సాహిత్య ఉద్యమం ఆరంభించిన నవయుగ కవి చక్రవర్తిగా, అప్పటి మూఢాచారాలను తన కవితల ద్వారా ప్రశ్నించిన మహాకవిగా గుర్రం జాషువాను గుర్తు చేస్తూ, తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అలాగే భగత్ సింగ్ కూడా ధైర్య సాహసాలకు దేశభక్తికి ప్రతీక అయిన భగత్ సింగ్ యువతకు ప్రేరణగా నిలిచారని ఈ సందర్భంగా పేర్కొంటూ మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ,గజ్జెల రాజేష్ దుర్గం కృష్ణ, మేకల ప్రభాకర్, పడిదం వెంకటేష్, చెన్న సతీష్, వడ్కాపురం అశోక్, బైకని రాజేందర్,దేవదర్ మేకల అంజి జక్కుల మనిదీప్,తదితరులు పాల్గొన్నారు,అలాగే ఎండపల్లి మండల కేంద్రంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు భగత్ సింగ్ జయంతి సందర్భంగా వివేకానంద యూత్ సభ్యులు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద యూత్ సభ్యులు మాట్లాడుతూ ,దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన భగత్ సింగ్ భారత యువతకు నిత్య ప్రేరణ అని పేర్కొన్నారు.ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదించాదని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దాసరి నగేష్ ,ఉపఅధ్యక్షుడు బొంగాని తిరుపతి, సభ్యులు రవి ,చంద్రన్న,రాజేశం, స్వామి,ప్రశాంత్, సంతోష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మహా చండీ అలంకరణలో అమ్మవారు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున భక్తులకు మహా చండీ అలంకరణలో అమ్మవారు దర్శ నం ఇచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో అలాగే మం డలంలోని భీమాజు పల్లె శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, చిలువ కోడూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, వెనుగుమట్ల శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానం లలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారికి ఆదివారం రోజున భక్తులు బోనాల కన్నుల పండుగగా నిర్వహించారు. మహిళలు ఉపవాసంతో అమ్మవారికి బెల్లంతో కూడిన అన్నం వండి బోనాలతో మహిళలు యువతీ యువకులు డిజే చప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ ఆలయం వద్దకు తరలి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. నిర్వాహకులు బోనాల పండు గను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భీమ్ రాజు పల్లి దుర్గా సేవాసమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్,చిల్వకోడూర్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్, గొల్లపల్లి వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్ చాద సత్తయ్య, వైస్ చైర్మన్ సింగారపు కొమురయ్య నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు

# సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు అబ్బురపడేలా ఏర్పాట్లు

◆ శాంతియుతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి

◆ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణలోనే అతి పెద్ద పండగ్కలైన బతుకమ్మ, దసరాలకు అబ్బురపడేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద బతుకమ్మ వేడుకలకు చేపడుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సోమవారం పరిశీలించారు. బతుకమ్మ ఆడే ఆడపడు చులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లను చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, సద్దుల బతుకమ్మ పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం, లైటింగ్, ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే



విజయరమణ రావు పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పండుగల సందర్భంగా పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ (చెర్మన్ ఈర్ల స్వరూప, భూతగడ్డ సంపత్, ఎరుకల రమేష్, సత్యనారాయణ రెడ్డి,బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, ఎండి.నదీమ్, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దసరా పండుగకు పస్తులేనా?

◆ పంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా అందని వేతనాలు

ప్రభాతవార్త కొనరావుపేట:




బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయినా.. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చినా పంచాయతీ కార్మికుల జీవితాలు మారలేదు. సకాలంలో జీతాలూ అందట్లేదు. స్థానిక సంస్థల పాలకమండళ్లు లేకపోవడంతో వారి పరిస్థితి మరింత అగమ్యగోచరంగా మారింది. వచ్చేదే అరకొర వేతనం. అదీ మూడు నెలల నుంచి రాష్ట్ర సర్కారు ఇవ్వలేదు. ఊరి చెత్తనంతా శుభ్రం చేస్తూ మురికికూపంలో గొడ్డుకష్టం చేసే తమలాంటి వాళ్ల పట్లా ఎందుకీ వివ? పండుగ పూట కూడా పస్తులుండాల్సిందేనా పండుగెట్ల చేసుకోవాలి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొనరావుపేట మండల లో మొత్తం 28 గ్రామపంచాయతీలు ఉన్నారు ఇందులో మొత్తం మండలంలో 114 మంది కార్మికులు ఉన్నారు తెలంగాణలోనే పెద్ద పండగ బతుకమ్మ దసరా పండగ ఈ పండుగకు కుటుంబీకులకు నూతన వస్త్రాలతో పాటు ఇంటి సరుకులు అవసరం పడతాయి కానీ పండగపూట వేతనాలు రాకపోవడంతో కార్మికులు ఖిజీతాలిస్తే ఆత్మగౌరవంతో పండుగ చేసుకుంటాం. వెంటనే విడుదల చేయండిఖి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతి నెలా రూ.9,500 చొప్పున వేతనాన్ని అందిస్తున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారులోనూ పంచాయతీ కార్మికులకు ప్రతి నెలా వేతనాలు అందట్లేదు. ప్రతి నెలా మొదటి వారంలోనే మీ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని రాష్ట్ర సర్కారు ప్రకటించినప్పటికీ ఆచరణలో ఇంకా పట్టాలెక్కలేదు. రాష్ట్రంలో మూడు నెలలుగా మల్టీపర్పస్ కార్మికులకు వేతనాలు జీపీ కార్మికులంతా దళితులు వెనుకబడిన తరగతుల వారేనని వారిపై వివక్ష చూపగా వెంటనే నిధులు విడుదల చేయాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

## 24.30 లక్షల నిధుల అభివృద్ధిశంకుస్థాపన,ప్రారంభోత్సవం

### ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఆదివారం 24.30 లక్షల రూపాయల నిధులతో మహిళా సమాఖ్య భవనం తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాల భవనాలు నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే అన్నారు కనగర్తి గ్రామంలో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి రూ. 1.03 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు శేషమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నామని అన్నారు సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేస్తున్నామని ఇండ్లు కట్టుకునే వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు అదేవిధంగా తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎస్సారెస్పీ ఏఈ శివరాజ్, ఏపిఎం సంపత్ ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,ఓదెల మల్లికార్జున దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, నీటి సంఘం మాజీ చైర్మన్ కోట సత్యనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ వైస్ ఎంపీపీలు పిట్టల రవికుమార్ ,అంబాల కొమురయ్య, మాజీ ఎంపిటిసిలు చొప్పరి సారమ్మ రాజయ్య, బోడకుంట చిన్నస్వామి, పచ్చిమట్ల శ్రీనివాస్,సింగిల్ విండో వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల సదాశివ్ ఏఎంసి డైరెక్టర్ కొమురయ్య ఆలయ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ , కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి మహేందర్రెడ్డి ,ఎండి రఫీ, జాగిరి కిషోర్ , జాగిరి అంజి గౌడ్, కోడం శ్రీనివాస్, ఉడిగే సదయ్య, రమణారెడ్డి, కత్తర్ల రామకృష్ణ,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు స్ఫూర్తి దాత భగత్ సింగ్

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



యువతకు స్ఫూర్తి దాత, విప్లవ నాయకుడు భగత్ సింగ్ అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ జయంతి ఉత్సవాలలో పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు . మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూయువకులకు స్ఫూర్తి దాత విప్లవ నాయకుడు భగత్ సింగ్ గారి 118 వ జయంతి ఇంత ఘనంగా నిర్వహిస్తున్న జగిత్యాల పట్టణంలోని భగత్ సింగ్ యువసేన సభ్యులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానుఆనాడు దేశ స్వాతంత్రం కొరకు పోరాటం చేయడంలో గాంధీ శాంతియుతంగా అహింస పరమావతిగా ఒక రకంగా ఉద్యమం చేస్తూ ఉంటే బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని కేవలం శాంతియుతంగానే తలవంచడం సాధ్యం కాదు అవసరం వస్తే పోరాటం చేయడం బాధ్యత మనపై ఉంది భావన తలంపుతోని భగత్ సింగ్ ఇన్ కిలాఫ్ జిందాబాద్ నినాదం తీసుకొని విప్లవ ఉద్యమాన్ని లేవనెత్తినటువంటి ఘనత వారికి దక్కుతుందిఅతి చిన్న వయసులో 23 సంవత్సరాల వయసులోనే ఉరికొయ్యను ముద్దాడి ఈ దేశ స్వాతంత్రం కొరకు ప్రాణాలర్పించిన అటువంటి త్యాగమూర్తి భగత్ సింగ్యావత్ యువతకు ఆదర్శప్రాయుడు దేశ స్వాతంత్రం ఎంత ఘనంగా భావిస్తామో స్వాతంత్ర ఫలాలను పొందడంలో భారత రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా అందరం కూడా మరొక సామాజిక విప్లవం దిశగా పోరాటం చేయవలసిన ఆవిష్యత మనపై ఉంది అని చెప్పక తప్పదుసామాజిక విప్లవం పోరాటం దిశలో భారత రాజ్యాంగ నిబంధనలను అమలు చేయబడటానికి ఏ త్యాగానికైనా సిద్ధపడే విదంగా భగత్ సింగ్ గారు అతిపిన్న యుక్త వయసులో బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని పలువురు అన్నారు. ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్న డిప్యూటీ సూపరింటెండెంట్ (క్లారికల్) నిడదవోలు నాగరాజును ఆదివారం సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ప్రాజెక్ట్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ పాపయ్య, కాలరీ ఇంజనీర్ జీఎస్ నజీర్ అహ్మద్, టిబిజికెఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, గని సంక్షేమ అధికారి సాయి స్వరూప్, ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సింగరేణిలో చేరి 36 సంవత్సరాలు కాలం పాటు అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షి ంచారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న నిర్వహించే అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో వివిధ క్రీడల పోటీలను నిర్వహించారు.ఆదివారం చదరంగం,క్యారంబోర్డు,స్లో వాకింగ్,స్పీడ్ వాకింగ్, పోటీలను సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రారంభించగా సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్లు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి.హన్మంత్ రెడ్డి,ఎం.డి. యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు కట్ట గంగాధర్,దిండిగాల విఠల్,బొబ్బాటి కరుణ, జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులున్నారు.

## ఘనంగా మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:




విశ్వ కవి గుర్రం జాషువా 130 వ జయంతి వేడుకలు మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రొంటాల బుచ్చయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కల్వల మల్లయ్య, మారపెల్లి శ్రీనివాస్, బొడ్డు సంజీవ్, అంబేద్కర్ నాయకుడు ఇల్లందుల రమేష్, అంబేద్కర్ నాయకుడు మేకల నవీన్, లెక్చరర్, కళాకారుడు, వేముల చందన, డాన్సర్ ఆదెపు వినోద, కళాకారులూ పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా విశ్వకవి గుర్రం జాషువా గురించి ఆయన చేసిన సేవలు, రచనలు చేసిన గబ్బిలం లాంటి పుస్తకాలు బ్రాహ్మణ బావజాలం గురించి తన కలము నుండి జాలువరిన రచనలు ఆయన ఆశయాలు, గురించి క్లుప్తంగా వివరించారని అన్నారు. గుర్రం జాషువా ఎన్నో పద్యాల ద్వారా మనుషులు అంత ఒక్కటే... ఒక్కరికి ఒక్కరు కలిసి మెలిసి బ్రతకాలి, కులం, మతం లేని మానవ సమాజం నిర్మాణం చేయాలి అప్పడే అందరు బాగుంటారని, తరతమ్యాలు లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత అని, పద్యాలు, రచనాల ద్వారా చెప్పిన గొప్ప నాయకుడు గుర్రం జాషువా అని పలువురు వారి ఉపన్యాసం ద్వారా తెలియజేశారు.

## బిల్డింగ్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే బెనిఫిట్స్ అందించాలి

పెద్దపల్లి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్

గోదావరిఖని, ప్రభాతవార్త:






రాష్ట్రంలో బిల్డింగ్ కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ వెల్ఫేర్ బోర్డు నుండి కాకుండా జీఓ నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పి చేతులు దులుపుకుంటున్నారని, దీన్ని సవరించాలని సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్ డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా 4వ మహాసభ గోదావరిఖనిలోని శ్రామిక్ భవన్‌లో యూనియన్ జిల్లా అధ్యక్షులు తుంగపిండి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముందుగా జెండా ఆవిష్కరణ చేపట్టారు. సిఐటియు గోదావరిఖని పట్టణ కార్యదర్శి ఎం.సారయ్య ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమారస్వామి గడిచిన 3 సంవత్సరాల ఉద్యమ, కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్ రావు మాట్లాడారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. ఈ మహాసభలలో నాయకులు సీపెల్లి రవీందర్, గుండు కనకయ్య, సత్యనారాయణ, విజయలక్ష్మీ ్య, భారతి, సదానందం, పరమేశ్, శేఖర్, మధు, మహేందర్, పోచం, సమ్మయ్య, స్వామి హరీష్, అంజయ్య, అశోక్, చందర్, మల్లయ్య తదితరులున్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్‌కి పద్మశాలి యువత సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఇటీవల నియామకమైన అమరగాని ప్రదీప్ కుమార్ ని జూలపల్లి పద్మశాలి యువత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీకి జిల్లా స్థాయిలో జూలపల్లి మండలానికి చెందిన యువజన నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ కి కీలక బాధ్యత లు అప్పచెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండలంలో సామాజిక సమస్యల పట్ల చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పట్ల పోరాడే గుణమున్న బీసీ లీడర్ అని యువత ప్రశంసించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మనమంతా ఐక్యంగా ఉండాలని సంఘటిత శక్తితోనే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. మన సమస్యల పరిష్కారం కోసం బీసీ సామాజిక వర్గాలంతా కలిసికట్టుగా పోరాడాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా యువతకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పోరాడుతానని అందరికీ అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని తనకు అభినందనలు తెలిపి సన్మానించిన పద్మశాలి యువతకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువత వేముల వెంకటేష్, అందె శివ ప్రసాద్, ఉప్పుల శ్రీకాంత్, నాగుల అన్వేష్, అందె శ్రీరాజ్, జక్కని రవి, వేముల సాగర్, నరేష్, పెద్దలు రుద్ర రాజేశం, సాంబారి శ్రీనివాస్, మేరుగు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1లో 76వ ర్యాంక్ సాధించిన పి.భూషిత్‌రెడ్డికి ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గ్రూప్ 1లో పి.భాస్కర్ రెడ్డి కుమారుడు పి.భూషిత్ రెడ్డి 76వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా జమాత్ఎఇస్లామీ హింద్ పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో భూషిత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. జమాత్ఎఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హై జావీద్, టౌన్ అధ్యక్షుడు ఎం.ఎ.మొయిూద్ ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. 76వ ర్యాంక్‌తో ఆర్డీఓగా ఆయనకు పదవీ పొందడం పట్ల అభినందనలు తెలిపారు. ఆయన కృషి, పట్టుదల, అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ ర్యాంక్ సాధన కుటుంబానికే కాకుండా మొత్తం జిల్లాకూ గర్వకారణమని, ఆయన విజయం నిజాయితీతో కృషి చేయాలనుకునే యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇన్‌కమ్ టాక్స్ శాఖలో ఉద్యోగం ఉన్నప్పటికీ, భూషిత్ రెడ్డి మరింత కృషి చేసి ఉన్నత లక్ష ్యం సాధించడానికి ముందుకు సాగారని, ఆయన పట్టుదల, కష్టపడి పని చేయడం ఈ గొప్ప విజయాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, సయ్యద్ మతీన్ ఉద్దీన్, మొహమ్మద్ అరిఫ్ ఉద్దీన్, ఎం.ఎ.కలీం, షేక్ అహ్మద్, మొహమ్మద్ తాజుద్దీన్ తదితరులున్నారు.

## ఏఐటియుసిపై ఆరోపణలు చేసి తోక ముడిచిన రియాజ్ అహ్మద్

యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు వైవి.రావు, మడ్డి ఎల్లా గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి గని ప్రమాదంలో మరణించిన కార్మికుల పిల్లలకు సూటబుల్ జాబుపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంపై అవగాహన లేకుండా, బాధ్యతారాహిత్యంగా సోషల్ మీడియాలో అవాకులు చవాకులు పేలిన హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్‌ను బహిరంగ చర్చకు గోదావరిఖని ప్రెస్ క్లబ్‌కు రావాలని చెప్పినప్పటికీ రాకుండా తోక ముడిచారని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు వైవి.రావు, మడ్డి ఎల్లా గౌడ్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిఖని ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోకపోతే కార్మికులే తగిన బుద్ధి చెప్తారని, ఇప్పటికైనా రియాజ్ అహ్మద్ సోషల్ మీడియాలో ఫోజులు మాని, అగ్రిమెంట్లపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్తులో తమ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కార్మిక వర్గ సమక్షంలో ప్రత్యక్ష, ప్రతి చర్యలకు పాల్పడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు కందుకూరి రాజరత్నం, జూపాక రాంచందర్, ఆరెల్లి పోషం, జిగురు రవీందర్, మందల రాంచంద్రారెడ్డి, గౌతం గోవర్ధన్, మాదన మహేష్, రంగు శ్రీను, బోగ సతీష్ బాబు, ఆకునూరి శంకరయ్య, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, నాయిని శంకర్, బలుసు రవి, గుర్రం ప్రభుదాస్, కారంపూరి వెంకన్న, చెప్యాల భాస్కర్, గోడిశల నరేష్ తదితరులున్నారు.

## దేశంలో కుల రహిత సమాజంకై పోరాడుదాం

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న

గోదావరిఖని, ప్రభాతవార్త:




దేశంలో కుల రహిత సమాజంకై పోరాడుదామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యశోధక్ సంస్థ వ్యవస్థాపకులు జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకై కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే కులరహిత సమాజం కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్, జిల్లా నాయకులు ఐ.రాజేశం, బి.బుచ్చయ్య, బి.కొమరయ్య, పెరుక వెంకటస్వామి, వెంకటస్వామి, వసంత్, ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, కుమార్, కనుక అక్క, ఎ.సప్న, ఎస్.దేవి, ఎస్.స్వప్న తదితరులున్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

దేశభక్తి అనేది కేవలం నినాదం కాదని అది ఒక కృషి, త్యాగం అని భగత్‌సింగ్ నిరూపించారని భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ జిల్లా అధ్యక్షుడు సోమ గోవర్ధన్ అన్నారు. ఆదివారం సర్దార్ షహీద్ భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23ఏళ్ల వయసులోనే దేశ స్వేచ్ఛ కోసం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉరికొయ్యను ముద్దాడాడన్నారు. భగత్‌సింగ్ కలలు గన్న సమాజాన్ని నిర్మించడం, దారిద్రం అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం భగత్‌సింగ్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తండా సదానందం, కొమరే ఉప్పలయ్య, సోమ సైదులురెడ్డి, అవునూరి రవి, మల్లారెడ్డి, శ్రీనివాస్, బావ్‌సింగ్, నాగముని, రమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

